News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :310 | ఖమ్మం | ఆదివారం డిసెంబర్ 21, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# ఫాంహౌస్ వీడి ప్రజల్లోకి కేసీఆర్..

## నేడు తెలంగాణ భవన్ కు బీఆర్ఎస్ అధినేత!



- హైదరాబాద్ లోని నివాసానికి చేరుకున్న కేసీఆర్..
- నేడు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం
- రెండేళ్ల కాంగ్రెస్ పాలన, హామీల అమలుపై ప్రధానంగా చర్చ
- శ్రీసాగునీటి హక్కుల కోసం కేసీఆర్ సమరశంఖం
- ఉపఎన్నిక, సర్పంచ్ ఎన్నికల ఫలితాలపైనా సమీక్ష

వివరాలు 2లో..

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ చేరుకున్నారు. నేడు మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ భవన్‌లో జరగనున్న పార్టీ శాసనసభాపక్ష, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ఈ నేపథ్యంలోనే, ఆయన కాసేపటి క్రితం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్ నుంచి నగరంలోని నందినగర్ నివాసానికి వచ్చారు.రేపు జరిగే సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రభుత్వ పాలన తీరు, ఇచ్చిన హామీల అమలుపై ప్రధానంగా చర్చించనున్నారు. అలాగే, ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, సర్పంచ్ ఎన్నికల ఫలితాలను కూడా సమీక్షించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.వీటన్నింటితో పాటు, నదీ జలాల అంశంపై కీలక కార్యాచరణకు కేసీఆర్ శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం. ముఖ్యంగా కృష్ణా నదీ జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టిందని కేసీఆర్ భావిస్తున్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే వ్యూహంపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## ‘ఉపాధి’పై బుల్‌డోజర్ నడిపిన కేంద్రం



- గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తున్నారన్న సోనియా
- మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆరోపణ
- ఈ నల్ల చట్టంపై పోరాటానికి సిద్ధమన్న సోనియా

వివరాలు 2లో..



# రెబల్స్‌పై సీఎం సీరియస్

## పలుచోట్ల బీఆర్ఎస్ గెలుపునకు వాళ్లే కారణం

### డీసీసీలు, నియోజకవర్గ ఇన్ చార్జీల మధ్య సమన్వయలోపమేనన్న రేవంత్

- పంచాయతీ ఎన్నికల ఎఫెక్ట్.. 16 మంది ఎమ్మెల్యేలపై రేవంత్ రెడ్డి అసహనం
- రెబల్స్‌తో సమన్వయం చేయలేకపోయారంటూ ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడంపై అసహనం
- ఇప్పటికైనా తీరు మార్చుకుని పార్టీ నిబంధనలకు లోబడి పని చేయాలన్న అధిష్ఠానం

వివరాలు 2లో..

పంచాయతీ ఎన్నికల్లో సరిగ్గా పని చేయలేదంటూ 16 మంది ఎమ్మెల్యేలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం టెలికాన్ఫరెన్స్ నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు.ఈ సందర్భంగా, పలు ప్రాంతాల్లో రెబల్స్‌ను సమన్వయం చేయలేకపోయారంటూ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లపై రేవంత్ రెడ్డి,

## కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారు.. రేవంత్ రెడ్డి హనీమూన్ ముగిసింది



- కేసీఆర్ బహిరంగ సమావేశాలపై నేడు నిర్ణయిస్తామని వెల్లడి
- రేవంత్ రెడ్డిని మాత్రం తాను ఫుట్‌బాల్ ఆడుకుంటానని వ్యాఖ్య
- తాను ఫెయిల్యూర్ లీడర్‌ను కాదన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్న సమయంలో 7 ఉప ఎన్నికల్లో ఓడిపోయారని వ్యాఖ్య

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హనీమూన్ ముగిసిందని ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ నేడు అన్ని విషయాలపై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. కేసీఆర్ బహిరంగ సమావేశాలపై రేపటి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటారో తనకు తెలియదని, కానీ తాను మాత్రం ఆయనతో ఫుట్‌బాల్ ఆడుకుంటానని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తనను ఫెయిల్యూర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడంపై కూడా కేటీఆర్ స్పందించారు. తాను ఫెయిల్యూర్ నాయకుడిని కాదని ఆయన అన్నారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక 32 జిల్లా పరిషత్‌లు, 136 మున్సిపాలిటీలను గెలిచామని గుర్తు చేశారు.అయితే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 7 ఉప ఎన్నికలు నిర్వహిస్తే అన్ని స్థానాల్లో ఓడిపోయారని కేటీఆర్ గుర్తు చేశారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక సొంత పార్లమెంటు స్థానాన్ని కూడా గెలిపించలేకపోయారని విమర్శించారు. తాను ఐరన్ లెగ్ కాదని, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే ఐరన్ లెగ్‌లు అని ఆయన అన్నారు. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి

వివరాలు 2లో..

పొగమంచు ఎఫెక్ట్

## ప్రధాని మోదీ హెలికాప్టర్ యూటర్న్



పశ్చిమ బెంగాల్ తాహెర్‌పూర్‌లో పీఎం పర్యటన

ల్యాండింగ్‌కు అనుకూలించని వాతావరణం

వెనక్కి మళ్లిన చాపర్

వివరాలు 2లో..

ఇతర మతాలను కించపరిస్తే కఠిన చర్యలు..

## ఆ చట్టం తీసుకువస్తాం

- ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రేవంత్ రెడ్డి
- డిసెంబర్ నెల కాంగ్రెస్ పార్టీకి ఎంతో కీలకమన్న ముఖ్యమంత్రి
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హేట్ రేట్ చట్టం తీసుకువస్తామని వెల్లడి



ఇతర మతాలను ఎవరైనా కించపరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హేట్ రేట్ చట్టం ప్రవేశపెడతామని వెల్లడించారు. ఎవరి మతాన్ని వారు ఆచరించే స్వేచ్ఛను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.

వివరాలు 2లో..

## మోదీ, అమిత్‌షాలు మూల్యం చెల్లించుకోక తప్పదు

### ఉపాధి పథకానికి గాంధీ పేరు తొలగింపుతో దేశ ప్రతిష్ఠకు భంగం

### పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

### మహాత్ముని విగ్రహం వద్ద కాంగ్రెస్ నేతల సత్యాగ్రహ దీక్ష



పథకాల నుంచి జాతిపిత మహాత్మాగాంధీ పేరును తొలగించడం ద్వారా ఆయన ప్రతిష్ఠను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షాలు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ హెచ్చరించారు. ఈ చర్య దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించే అంశమన్నారు. ఇలాంటి చర్యల ద్వారా కేంద్రం రాజ్యాంగాన్ని మార్చేందుకు, మనువాద రాజ్యాంగాన్ని

వివరాలు 2లో..

బీహార్‌లో ఖతమైంది..

## నెక్స్ట్ బెంగాలే..

### మమతా మహా జంగిల్ రాజ్ పాలనను అంతం చేస్తాం: ప్రధాని మోదీ




కోల్‌కతా: మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వంపై ప్రధాని మోడీ విరుచుకుపడ్డారు. చొరబాటుదారులను కాపాడటానికే టీఎంసీ ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ మహా జంగిల్ రాజ్

వివరాలు 2లో..

# : నేడు కేసీఆర్ అధ్యక్షతన భారాస కీలక భేటీ

భారాస శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ ఆదివారం తెలంగాణ భవన్‌లో జరగనుంది. పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహించనున్నారు. ఇందులో పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. సమావేశంలో పార్టీ శ్రేణులకు భవిష్యత్తు కార్యాచరణపై కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. తెలంగాణ సాగునీటి కోసం మరో జల సాధన ఉద్యమం తప్పదని కేసీఆర్ భావిస్తున్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నీటి కేటాయింపులను తగ్గించడం, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తెలంగాణ వ్యవసాయ, రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలపై సమావేశంలో చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.క్షేత్రస్థాయిలో ప్రజా పోరాటాలు నిర్మించేందుకు కీలక చర్చ ఉంటుందని సమాచారం. పదేళ్ల భారాస పాలనలో గాడిలోకి తెచ్చిన వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలనే కుట్రను చేస్తోందని, దీనిపై క్షేత్రస్థాయిలో తిప్పికొట్టేందుకు ప్రణాళికను ఈ సమావేశంలో రూపొందించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ భేటీలో పాల్గొనడానికి హైదరాబాద్ నందినగర్‌లోని నివాసానికి శనివారమే కేసీఆర్ చేరుకున్నారు.

## ఇతర మతాలను కించపరిస్తే కఠిన చర్యలు..

# ఆ చట్టం తీసుకువస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఇటీవల కర్ణాటక ప్రభుత్వం ఇతర మతాలను కించపరచకుండా చట్టాన్ని సవరించిందని గుర్తు చేశారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నామంటే సోనియా గాంధీ పాత్ర, త్యాగం ఉందని అన్నారు. డిసెంబర్ నెల కాంగ్రెస్ పార్టీకి చాలా కీలకమైనదని ఆయన అన్నారు. డిసెంబరు నెలలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని, సోనియా గాంధీ ఇదే నెలలో జన్మించారని ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఏసు ప్రభువు బోధనల స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. శాంతిని కాపాడుతూనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పేదవాడి ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆహార భద్రత చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ప్రతి పేదవాడికి నెలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని, ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో వ్యవసాయంపై రూ.1.04 లక్షల కోట్లు ఖర్చు పెట్టామని అన్నారు. ద్వేషించే వారిని కూడా ప్రేమించేలా జీసస్ చేశారని, ప్రపంచానికి ఆయన శాంతి సందేశం అందించారని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మనిషి సగటు జీవన ప్రమాణం 32 ఏళ్లు అయితే ప్రస్తుతం 72గా ఉందని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత చేశాయో క్రైస్తవ మిషనరీలు కూడా అంతేచేశాయని ప్రశంసించారు.

# మోదీ, అమిత్‌షాలు మూల్యం చెల్లించుకోక తప్పదు

- మొదటి పేజీ తరువాయి

అమలుచేసేంద%రి%్రకు కుట్ర పన్నుతోందని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్ముని పేరును తొలగించడాన్ని నిరసిస్తూ పీసీసీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ ఎంజీ రోడ్డులోని గాంధీజీ విగ్రహం ఎదుట సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. 2014లో ఈ పథకానికి నిధులు కోత పెట్టారని, ఇప్పుడు పేరు మార్చడంతోపాటు అమలు భారాన్ని రాష్ట్రాలపై మోపుతూ క్రమంగా నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ పేరు మారుస్తామని స్పష్టంచేశారు.

**పథకాన్ని ఎత్తివేసే కుట్ర: శ్రీధర్‌బాబు**

మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, పేదల కడుపు నింపే లక్ష్యంతో అమల్లోకి తెచ్చిన ఇలాంటి పథకం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. దీన్ని పూర్తిగా రద్దుచేసేందుకు కేంద్రం దురాలోచనలు చేస్తుందని విమర్శించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గాంధీజీ పేరును పథకం

నుంచి తొలగించడంతో ప్రతి భారతీయుడి హృదయం తల్లడిల్లుతోందన్నారు. దీక్షలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీగణేశ్, నవీన్‌యాదవ్, వెడ్మ బొజ్జు, నేతలు కోదండరెడ్డి, వి.హనుమంతరావు, కోట నీలిమ, పి.వి.రవిశేఖర్‌రెడ్డి, సంపత్‌కుమార్, దీపిక్ జాన్, ఫిరోజ్‌ఖాన్, ఆదం సంతోశ్‌కుమార్, రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో ఖతమైంది.. నెక్స్ట్ బెంగాలే..

- మొదటి పేజీ తరువాయి

పాలనను బీజేపీ అంతం చేస్తుందని హాట్ కామెంట్స్ చేశారు. అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయని విమర్శించారు. శనివారం (డిసెంబర్ 20) ప్రధాని మోడీ వెస్ట్ బెంగాల్?లో పర్యటించారు.

ఈ సందర్భంగా నాడియా జిల్లాలోని తాహెర్‌పూర్‌లో జరిగిన బీజేపీ ర్యాలీలో పాల్గొని ఆయన ప్రసగించారు. బెంగాల్‌లో చొరబాటుదారులను టీఎంసీ ప్రభుత్వం పెంచి పోషిస్తోందని ఆరోపించారు. టీఎంసీ బీజేపీని వ్యతిరేకించగలదు కానీ బీహార్ ఎన్నికల ఫలితాలు బెంగాల్?లో కాషాయ పార్టీకి తలుపులు తెరిచాయని అన్నారు. బీహార్?లో ఎన్డీఏ కూటమి విజయం బెంగాల్?లో బీజేపీ గెలుపుకు మార్గం సుగమం చేసిందన్నారు. బీహార్ ప్రజలు జంగిల్ రాజ్ పాలనను ముక్తకంఠంతో తిరస్కరించారని.. ఇప్పుడు మనం బెంగాల్‌లో మహా జంగిల్ రాజ్ పాలనను వదిలించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి బీజేపీ అన్ని విధాలా సహకరిస్తోందని.. కానీ రాష్ట్రంలో అభివృద్ధిని టీఎంసీ ఎందుకు అడ్డుకుంటుందో అర్థం కావడం లేదని అన్నారు. మీరు మోడీని వ్యతిరేకించండి కానీ బెంగాల్ ప్రజల హక్కులను కాలరాయకండని టీఎంసీ ప్రభుత్వాన్ని కోరారు. 2026లో జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అవకాశం ఇవ్వాలని ప్రజలకు మోడీ విజ్ఞప్తి చేశారు. బెంగాల్?ను అభివృద్ధి చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిదని హామీ ఇచ్చారు.

# భారతీయ ప్రాచీన జ్ఞానంతో ప్రపంచ సమస్యల పరిష్కారం

## బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ 21వ వార్షికోత్సవంలో రాష్ట్రపతి ముర్ము




సామాజిక ఐక్యతకు, జాతీయ ప్రగతికి ఆధ్యాత్మికత ఒక బలమైన పునాదిగా పనిచేస్తుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఆధ్యాత్మిక చైతన్యంతో ప్రేరణ కలిగిన ప్రజలు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి కృషి చేస్తారని, దేశ నిర్మాణానికి చురుగ్గా సహకరిస్తారని పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ 21వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం గచ్చిబౌలిలోని గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో నిర్వహించిన 'భారత కాలాతీత జ్ఞానం: శాంతి, పురోగతికి మార్గం' సదస్సులో రాష్ట్రపతి ప్రసంగించారు. భారతీయ ప్రాచీన జ్ఞానం, ఆధ్యాత్మిక వారసత్వం ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న మానసిక, నైతిక, పర్యావరణ సమస్యలకు పరిష్కారం చూపుతుందని ఆమె అన్నారు. వేల ఏళ్లుగా భారతీయ నాగరికత సత్యం, న్యాయం, కరుణ, ప్రకృతితో మమేకమై జీవించడం వంటి సూత్రాలపై ఆధారపడి ఉందని గుర్తుచేశారు. వసుధైక కుటుంబం భావన నేటి ప్రపంచ శాంతికి అత్యంత అవసరమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ద్వారా భారతీయ ప్రాచీన జ్ఞానానికి ప్రపంచ గుర్తింపు లభించిందని... తద్వారా ప్రపంచ శాంతికి, మానవ కల్యాణానికి అగ్రదూతగా భారత్ నిలిచిందని ఆమె తెలిపారు. భౌతిక అభివృద్ధితో మాత్రమే జీవితంలో సుఖశాంతులు లభించవని... అంతర్గత స్థిరత్వం, భావోద్వేగాల నియంత్రణ, విలువలతో కూడిన ఆలోచన చాలా అవసరమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధిని కాంక్షించే సమతుల అభివృద్ధి ఉపనిషత్తుల సారాంశానికి అనుగుణంగా ఉందని రాష్ట్రపతి చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ సంకల్పం మనకు స్వావలంబన నేర్పుతోందన్నారు. పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ ఇంధనం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రకృతితో సహజీవనం చేయాలనే భారతీయ ఆలోచన విధానం నుంచి ఉద్భవించాయని వివరించారు. భారతీయ విలువలను వివిధ దేశాలకు వ్యాపింపజేస్తున్నాయంటూ బ్రహ్మకుమారీస్ సంస్థను రాష్ట్రపతి అభినందించారు. 21 ఏళ్లుగా విలువలతో కూడిన వ్యక్తిత్వ నిర్మాణం, శాంతి, సానుకూలతలు పెంపొందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

**మానవాళికి విలువలు నేర్పుతున్నాం: గవర్నర్**

శాంతి, కరుణ, ఆత్మనియంత్రణ, సామరస్యం, శాంతియుత సహజీవన విలువలను మన దేశం యుగాలుగా మానవాళికి అందించిందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. వేగవంతమైన శాస్త్రీయ పురోగతితో పాటు ఒత్తిడి, సంఘర్షణలు, పర్యావరణ సమస్యలు, నైతిక అయోమయాన్ని మానవాళి నేడు ఎదుర్కొంటోందన్నారు. కార్యక్రమంలో మంత్రి సీతక్క, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, బ్రహ్మకుమారీస్ సంయుక్త ప్రధాన నిర్వాహకుడు రాజయోగి బి.కె.సంతోష్ దీక్షిత్, అదనపు ప్రధాన కార్యదర్శి రాజయోగి బి.కె.మృదుంజయ, హైదరాబాద్ డైరెక్టర్ రాజయోగిని బి.కె.కుల్దీప్ తదితరులు పాల్గొన్నారు.

**సేవా ప్రాజెక్టుల ప్రారంభం**

తెలంగాణలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో చేపట్టే పలు సేవా ప్రాజెక్టులను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రారంభించారు. వృద్ధుల కోసం సంజీవని, పాఠశాల ఉపాధ్యాయుల కోసం విలువల ఆధారిత శిక్షణ కార్యక్రమాలు, డిజిటల్ వ్యసనాన్ని తగ్గించేందుకు యువత, కార్పొరేట్ రంగం కోసం డిజిటల్ వెల్‌నెస్ కార్యక్రమాలను ప్రారంభించారు. అంతకుముందు శాంతి సరోవర్ ప్రాంగణంలో రాష్ట్రపతి మొక్కలు నాటారు.

# రెబల్స్‌పై సీఎం సీరియస్

- మొదటి పేజీ తరువాయి

మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు.రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడం ద్వారా పార్టీకి తీరని నష్టం చేశారని సీఎం అన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని ఆదేశించారు.తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 12,733 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 7,000కు పైగా స్థానాల్లో గెలవగా, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 3,502కు పైగా స్థానాల్లో, బీజేపీ 688 స్థానాల్లో విజయం సాధించారు. తమకు పట్టున్న కొన్ని స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈ క్రమంలో బాధ్యులపై అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది.

## కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారు..
## రేవంత్ రెడ్డి హనీమూన్ ముగిసింది

- మొదటి పేజీ తరువాయి

ఇళ్లల్లో జరుగుతున్నాయో అందరికీ తెలుసని కేటీఆర్ వ్యాఖ్యానించారు.ఢిల్లీలోని తుగ్లక్ రోడ్డులో రేవంత్ రెడ్డి ఇల్లును రీమోడల్ చేయించిందే బీజేపీ ఎంపీ అని ఆయన ఆరోపించారు. సీఎం రమేశ్‌కు కాంట్రాక్టులు ఇస్తుంది రేవంత్ రెడ్డేనని అన్నారు. తాను ముఖ్యమంత్రి ఇంట్లోని మహిళలు, పిల్లలు, మనవడి గురించి మాట్లాడనని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి వలె తాను కుటుంబ సభ్యుల గురించి మాట్లాడి చిల్లర రాజకీయాలు చేయదలుచుకోలేదని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

## బెంగాల్‌లో ప్రతికూల వాతావరణం..
## వెనక్కి తిరిగి వచ్చిన మోదీ హెలికాప్టర్

పశ్చిమ బెంగాల్‌లో ప్రతికూల వాతావరణం కారణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ వెనక్కి మళ్లించారు. ఆయన నాడియాలో జరిగిన ర్యాలీలో ప్రసంగించాల్సి ఉండగా, వాతావరణం అనుకూలించకపోవడంతో హెలికాప్టర్ తాహెర్‌పూర్ హెలిప్యాడ్‌లో దిగలేక కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వచ్చింది.

హెలికాప్టర్ హెలిప్యాడ్ వద్ద దిగడానికి అక్కడే కొద్దిసేపు చక్కర్లు కొట్టినప్పటికీ ఫలితం లేకపోవడంతో తిరిగి వచ్చిందని అధికారులు తెలిపారు. ఉత్తర భారతాన్ని పొగమంచు కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా శనివారం ఉదయం ప్రధాని మోదీ కోల్‌కతా విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో తాహెర్‌పూర్‌కు బయలుదేరారు. అయితే పొగమంచు కారణంగా హెలిప్యాడ్‌పై ల్యాండింగ్ సాధ్యం కాలేదు. దాంతో పైలట్ ల్యాండింగ్‌కు కొద్దిసేపు ప్రయత్నించి విఫలమయ్యారు.

నాడియా జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొనాల్సి ఉంది. రోడ్డు మార్గంలో వెళితే షెడ్యూల్‌కు అంతరాయం కలుగుతుందని భావించి, విమానాశ్రయంలోని వీఐపీ లాంజ్ నుంచి ఆయన వర్చువల్‌గా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

# 'ఉపాధి'పై బుల్‌డోజర్ నడిపిన కేంద్రం

దిల్లీ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బుల్‌డోజర్ నడిపి ధ్వంసం చేసిందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ శనివారం ఆరోపించారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నల్ల చట్టాన్ని తమ పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా ప్రతిఘటిస్తారని ఆమె ప్రకటించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏను బలహీన పరచడం ద్వారా మోదీ ప్రభుత్వం కోట్లాది రైతులు, కూలీలు, భూమిలేని పేదల ప్రయోజనాలను దెబ్బతీసిందని సోనియా తన వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఓ విప్లవాత్మక అడుగుగా పేర్కొంటూ, అది అట్టడుగు వర్గాలకు, నిరుపేదలకు, దోపిడీకి గురైన వర్గాలకు బతుకు తెరువు కల్పించిందని అన్నారు. "దురదృష్టవశాత్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఈ పథకంపై బుల్‌డోజర్ నడిపి ధ్వంసం చేసింది" అని ఆమె ఆరోపించారు.

## రాహుల్ గాంధీ విదేశీ పర్యటన.. దేశ వ్యతిరేకులతో భేటీ అయ్యారని బీజేపీ ఆగ్రహం

### భారత వ్యతిరేక శక్తులతో రాహుల్ గాంధీ సమావేశమయ్యారన్న బీజేపీ అధికార ప్రతినిధి

### జార్జ్ సోరోస్‌తో రాహుల్ గాంధీకి సంబంధాలు ఉన్నాయని ఆరోపణ

### రాహుల్, సోరోస్ పేరుకే ఇద్దరు వ్యక్తులని, ఆత్మ ఒక్కటేనని వ్యాఖ్య



జర్మనీ పర్యటనలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత వ్యతిరేకులతో సమావేశమయ్యారని బీజేపీ ఆరోపించింది. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి ఆయన దేశానికి వ్యతిరేకంగా ఎలాంటి కుట్రలు పన్నుతున్నారో చెప్పాలని డిమాండ్ చేసింది.ఈ మేరకు బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ, అమెరికాకు చెందిన బిలియనీర్ జార్జ్ సోరోస్‌తో రాహుల్ గాంధీకి సంబంధాలున్నాయని మరోసారి ఆరోపించారు. విదేశీ గడ్డపై దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ గాంధీ చేతులు కలుపుతున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ, జార్జ్ సోరోస్ ఇద్దరు వేర్వేరు వ్యక్తులైనప్పటికీ వారి ఆత్మ ఒక్కటేనని విమర్శించారు.జార్జ్ సోరోస్‌కు చెందిన ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ ట్రస్టీతో రాహుల్ గాంధీ భేటీ అయ్యారని ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాల జరుగుతున్న సమయంలో రాహుల్ గాంధీ తరచూ విదేశీ పర్యటనలు చేయడం కొత్తేమీ కాదని అన్నారు. భారత్ పట్ల ద్వేషం వెళ్లగక్కుతూ, దేశ సమగ్రతను దెబ్బతీసేందుకు కుట్ర పన్నే వ్యక్తులతో ఆయన సమావేశమవుతున్నారని విమర్శించారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరును రద్దు చేసినందుకు

- అన్ని మండలాలలో నిరసన కార్యక్రమం
- కాంగ్రెస్.జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న



**సి కె న్యూస్ వైరా నియోజకవర్గం ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతి మండల కేంద్రాలలో నిరసనలు

ఎఐసిసి మరియు పిసిసి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును రద్దు చేయటానికి ఒక బిల్లును లోక్ సభలో ఆమోదించడం ద్వారా బిజెపి ప్రభుత్వం బిజెపి ఒక ఆందోళనకరమైన మరియు ఉద్దేశపూర్వక చర్య తీసుకున్నది ఇది ఒక సాధారణ శాసన ప్రక్రియ కాదు ఇది ఒక చారిత్రాత్మక హక్కుల ప్రజా చట్టాన్ని బలహీనపరచడానికి మరియు భారతదేశపు అత్యంత గుర్తింపు పొందిన సంక్షేమ చట్టం నుండి మహాత్మా గాంధీ పేరును విలువను తొలగించటానికి ఒక పథకం ప్రకారం వేసిన రాజకీయ ఎత్తుగడ దీనిని కాంగ్రెస్ పార్టీ కాదు యావత్ భారత్ గ్రామీణ ప్రజలు ఖండిస్తున్నారు దీనికి నిరసనగా మండల కేంద్రాలలో మహాత్మా గాంధీ చిత్రపటాలతో కార్యక్రమాల్ని నిర్వహించవలెను కార్మిక గౌరవం సామాజిక న్యాయం పని హక్కుల పట్ల నిబద్ధతను పునరుద్ధరిస్తుంది కావున అన్ని స్థాయిలలో ఉన్న పార్టీ కార్యకర్తలు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు పౌర సమాజం కార్మికులు మరియు లబ్ధిదారులు సాధారణ ప్రజలు విస్తృత భాగస్వామ్యం అయ్యేటట్లు చూసుకొనవలెను

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బెల్టు షాపుల అక్రమ దందాకు వ్యతిరేకంగా

- ప్రజల ఉగ్ర ఉద్యమం చేపడుతున్నాం
- ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోతు కేశవ నాయక్



**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బెల్టు షాపుల అక్రమ దందా హద్దులు దాటింది. ప్రభుత్వ వైన్ షాపుల్లో మద్యం ఎంఆర్పి ధరలకే విక్రయాలు జరుగుతున్నా, బెల్టు షాపులు మాత్రం ప్రతి కోటర్‌పై రూ.30 నుంచి రూ.40 వరకు అదనంగా వసూలు చేస్తూ ప్రజల రక్తం పీలుస్తున్నాయి. ఈ అక్రమ దోపిడీపై అధికార యంత్రాంగం మౌనం వహించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది.

బెల్టు షాపుల వల్ల గ్రామాల్లో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని, కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోతున్నాయని మహిళలు, యువకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేదలు, కార్మికులు తమ కష్టార్జితాన్ని బెల్టు షాపుల వద్ద వృథా చేయాల్సి వస్తుండటంతో కుటుంబ జీవనం ఛిన్నాభిన్నమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు స్వచ్ఛందంగా ఒక్కటై ఉద్యమానికి శ్రీకారం త్వరలో చుట్టా బోతున్నారు.

గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహిస్తూ, బెల్టు షాపుల మూసివేతకు డిమాండ్ చేస్తూ ర్యాలీలు, ధర్నాలు చేయడానికి సిద్ధమవుతున్నారు.

మహిళా సంఘాలు,యువజన సంఘాలు ముందుండి ఉద్యమాన్ని నడిపించడానికి సిద్ధంగా ఉన్నారు.

ఎంఆర్పికి మించి ఒక్క రూపాయి కూడా వసూలు చేయనివ్వం", "బెల్టుస్ షాపులు కావాలా –మా కుటుంబాలు కావాలా" అంటూ నినాదాలు మార్మోగుతున్నాయి.

ప్రజల ఆగ్రహం రోజురోజుకీ పెరుగుతున్నా ఎక్సైజ్ శాఖ, పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అధికారుల మౌనమే బెల్టు షాపుల అక్రమాలకు రక్షణగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

తక్షణమే దాడులు నిర్వహించి బెల్టు షాపులను మూసివేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.

జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అవసరమైతే రాస్తారోకో,బంద్ వంటి కఠిన కార్యక్రమాలకు సిద్ధమవుతామని పాల్వంచ సంఘ నాయకులు హెచ్చరించారు .

ఇది కేవలం మద్యం ధరల సమస్య కాదని, ప్రజలఏ జీవన హక్కుల కోసం సాగుతున్న పోరాటమని వారు ప్రకటించారు.

ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత శాఖలు స్పందించి బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపాలని, లేనిపక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారుతుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు

# తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్

- జూలూరుపాడు ఉన్నంత పాఠశాలకు చెందిన ఎం బన్నీ ప్రథమ స్థానం

**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాథిరాం నాయక్** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం లో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నర్సయ్య గారు హాజరై ప్రశ్నాపత్రం ఆవిష్కరించి, ప్రసంగిస్తూ విద్యార్థులు మండల స్థాయిలోనూ అదే విధంగా జిల్లా స్థాయిలోనూ మరియు రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి మీ పాఠశాలలకు తద్వారా మండలానికి మంచి పేరు తీసుకురావాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ రావు గణిత ఫోరం మండల అధ్యక్షులు విద్యాసాగర్ గారు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గారు గణిత ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు గారు పురుషోత్తం గారు మంగీలాల్ గారు కేజీబీవీ ఉపాధ్యమనులు పాల్గొన్నారు.

మండల స్థాయి ప్రతిభాపరీక్షలో పాపకొల్లు విద్యార్థిని పూజిత ఆంగ్ల మాధ్యమం నందు ప్రథమ స్థానం సాధించారు అదేవిధంగా తెలుగు మాధ్యమం నందు జూలూరుపాడు ఉన్నత పాఠశాలకు చెందిన ఎం బన్నీ ప్రథమ స్థానం సాధించారు.



# గుండెపుడి గ్రామపంచాయతీ ప్రజలకు ధన్యవాదములు



కాంగ్రెస్ పార్టీజిల్లా నాయకులులిసుమంత్ దుద్దుకూరి

**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం లో 17-12-2025 న జరిగిన గుండెపుడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎతీం , సిపిఐ తెలుగుదేశం, సిపిఐ %ఎశ్రీ% పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూక్యా అరుణ గారిని గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు ధన్యవాదములు.

తెలంగాణ రాష్ట్రం లోనే గుండెపుడి గ్రామ పంచాయతీ ప్రజలు ఆదర్శంగా నిలబడ్డారు అని చెప్పక తప్పదు.

ప్రస్తుత పరిస్థితులలో డబ్బు లేకుండా రాజకీయాలు చేసే పరిస్థితి లేదు.

అలాంటి తరుణంలో ప్రజలు ఒక్క రూపాయి తీసుకోకుండా ఓటింగ్ లో పాల్గొని వారి నిర్ణయాన్ని ప్రకటించటం తెలంగాణ రాష్ట్రనికే ఆదర్శం.

దాదాపు 85%-90% పోలింగ్ కావటం చాలా గొప్ప విషయం, ప్రజలు అందరు ఓటు ఎవరికీ వేసిన పోలింగ్ పాల్గొన్నారంటే నిజంగా గుండెపుడి గ్రామ పంచాయతీ ప్రజలకు ఏమి చేసిన తక్కువే. వారి ఓటు చైతన్యం వెల కట్టలేనిది.

ఈ ఎన్నికలో ఓడిపోయిన మిత్రులు కూడా మా కుటుంబ సభ్యులే, మీరు శక్తి వంచన లేకుండా పోరాటం చేశారు, ఎక్కడా కూడా మీ గౌరవం తగ్గకుండా చూసుకుంటాం.

ఎక్కడా కూడా విద్వేషాలు లేకుండా ముందుకు వెళ్లే ప్రయత్నం చేద్దాం, అందరు చేయాలని నేను కోరుతున్నాను.

నేను ఏ వ్యక్తి కి వ్యతిరేకం కాదు.

ఎన్నికల్లో పోరాటం చేసాటప్పుడు ఎవరైనా నేను గెలవాలని కోరుకుంటాడు. అదే నేను కూడా చేశా, అందులో గ్రామ పంచాయతీ లో లో ఉండే అందరి ప్రమేయం ఉండే విధంగా ప్రయత్నం చేశా.

రాజకీయాల్లో అహం, పొగరు, నేనే సుప్రీం అనుకుంటే ఎక్కువ కాలం నిలవలేము.

ఐదు వేళ్ళు కలిస్తేనే పిడికిలి, అందరిని కలుపుకుంటేనే మనం.

నేనే మోనార్కని అంటే ఎక్కువ కాలం ప్రజల మధ్య ఉండలేము.

నేను రాజకీయంగా ఉన్న రాజకీయ పార్టీ కి కానీ, నేను నమ్మిన వ్యక్తికి కానీ, నన్ను నమ్మిన వ్యక్తులను గాని మోసం చేసే అలవాటు నాకు లేదు.

గ్రామ అభివృద్ధి జరగాలంటే, విద్వేషాలు లేకుండా ఉండాలంటే 100 మెట్లు ఐన వెనక్కి తగ్గి ఉంటా.

నేను తీసుకునే నిర్ణయాలు ఎవరినైనా బాధపెట్టివుంటే నన్ను మన్నించండి.

నేను జన్మించిన ఈ ఊరి కోసం ఎంతవరకైనా వెళ్తా.

ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నాకు సహకరించిన పెద్దలకు, మిత్రులకు, అన్ని రాజకీయ పార్టీ నాయకలకు పాదాభివందనం.

ఎవరైనా ఒక మంచి చేయాలని ముందుకు వెళ్తుంటే వాళ్ళకి సహకరిద్దాం, కానీ వెనక్కి లాగే ప్రయత్నం చేయవద్దు.

దేశం కోసం సరిహద్దుల్లో సైనికుడు ఏ విధంగా పోరాటం చేస్తాడో, అదే విధంగా గ్రామం కోసం ప్రజలు, పార్టీ కోసం కార్యకర్త అంతే చేయాలి.

నాది రాజకీయ కుటుంబం కాదు, చంద్రబాబు నాయుడు గారి మీద ఉన్న అభిమానం తో విద్యార్థి రాజకీయ ప్రవేశం చేశా, నేను ఆర్థికంగా స్థితిమంతుడిని కాదు, కానీ చంద్రబాబు గారి స్ఫూర్తి ముందుకు నడిపిస్తూనే ఉంది.

నా మీద నమ్మకం తో, నా పై విశ్వాసం తో నాకు తోడుగా ఉన్న పెద్దలకు, మిత్రులకు నా తమ్ముళ్లకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదములు.

మీరు లేనిదే నేను లేను.

ఈ ప్రయాణం లో సహకరించిన ప్రతి ఒక్క రాజకీయ పార్టీకి ధన్యవాదములు

ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు


ఏది ఏమైనా ఈ ఎన్నికల సంగ్రామం లో గెలిచిన అభ్యర్థి భూక్యా అరుణ పంచాయతీ కి మంచి పేరు తేవాలని, కుల మతాలకు అతీతంగా, పార్టీలకు అతీతం గా ప్రజా పాలనా చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా సర్పంచ్ గారికి పాలక వర్గం సహకరించాలని వారిని కూడా కోరుతున్నాను.

పంచాయతీ పాలక వర్గం గ్రామ అభివృద్ధి కి పాటుపడి గౌరవ శాసనసభ్యులు రాందాస్ నాయక్ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి మంచి పేరు తేవాలని కోరుతున్న

# కరుణాపురం క్రీస్తు జ్యోతి దేవాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు.

- రెవరెండ్ పాస్టర్ పాల్సన్




**సీకే న్యూస్ డిసెంబర్ 20 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** స్థానిక కరుణాపురం క్రీస్తు జ్యోతి దేవాలయంలో సెమీ క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని రెవరెండ్ పాస్టర్ పాల్సన్ ఆధ్వర్యంలో ప్రార్థన కార్య క్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యే నాగరాజు హాజరైనారు.

ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యే నాగరాజు క్రైస్తవ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న జోసెఫ్ మరియమ్మలకు జన్మించిన ముద్దుల తనయుడు బాల యేసుని తను మానవాళి కొరకు జన్మించిన మూల పురుషుడు, తను ప్రతి విషయంలో శాంతి, ప్రేమ, కరుణ, జాలి చూపిస్తూ మంచి మార్గమును ఎంచుకొని నాడు.ప్రతి కుటుంబంలో ఇటువంటి జన్మను మనం పొందినాము అతని లాగా మనమందరం ఇరుగుపొరుగు యెడల దయ, దాక్షిణ్యాలు కలిగి ఉండాలి.మన కుటుంబాల తల్లిదండ్రులకు మంచి గౌరవాన్ని తెచ్చి పెట్టాలి ,ప్రతి కుటుంబంలో బాల యేసు జన్మదినాన్ని జరుపుకోవాలని, పిల్లాపాపలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్యాలతో, కలకలలాడాలని, దైవ భక్తుడైన పాస్టర్ రెవరెండ్ పాల్సన్ కు కృతజ్ఞతలు తెలియపరుస్తూ, దైవభక్తులు అందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసినారు.

# కరుణాపురం క్రీస్తు జ్యోతి దేవాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు.

- రెవరెండ్ పాస్టర్ పాల్సన్



**సి కె న్యూస్ డిసెంబర్ 20 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** రెవరెండ్ పాస్టర్ పాల్సన్ దైవ భక్తులందరితో మాట్లాడుతూ, దేవుడు మనకు ఇచ్చిన గొప్ప వరం మానవ జన్మ మనమందరం ఈ జన్మను సార్థకం చేసుకోవాలి, ఆసియా ఖండంలోనే ఈ కరుణాపురంలో నిర్మించిన రెండవ అతి పెద్ద దేవాలయం, ప్రతి వ్యక్తి దైవ భక్తితో మెదలాలి, పాప మార్గమును వీడి ,పుణ్య మార్గమున నడవాలి, మన అందరి కుటుంబాలలో ఆ బాల యేసు దీవెనలు ఉంటాయి.బైబుల్లో వాక్యంలో చెప్పినట్లుగా, నిన్ను నీవు ప్రేమించుకొనునట్లు పొరుగువారి పైన ప్రేమ చూపాలి, అది మీ అందరి కుటుంబాలలో బాల యేసు ఉంటాడని, అతని సుగుణాలను మనం గుర్తుంచుకోవాలి ,దేవాలయంలో ఉన్న ప్రతి క్రైస్తవ భక్తులందరికీ సెమీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియపరిచారు.

# చిన్నారికి ఆశీర్వచనాలు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందినతన్నీరు రమేష్, అఖిల దంపతుల ముద్దుల కూతురు చిరంజీవి అభి గేయిల్ మొదటి పుట్టినరోజు సందర్భంగా నాగులవంచ నాయకులు చిరంజీవి అభిగేయి ల్నుఆశీర్వదించడం జరిగినది.

కార్యక్రమంలోవంకాయలపాటి చ్చయ్య,వంకాయలపాటిసత్యనారాయణ,సామినేనిఅప్పారావు, అంబటిశాంతయ్య, ఆలస్యం బసవయ్య, ఆలస్యం రవి,సామినేని బాబురావు,కొల్లి బాబు,ఎల్లంపల్లిసతీష్,తోటకూరిచిన్న,బట్టుతిరుపతిరావు, అంబటిసత్యనారాయణ ,అంబటి లచ్చయ్య, నెల్లూరి రమేష్ , ముప్పిడివెంకటేశ్వర్లు, కోలేటినాగేశ్వరరావు,నన్నకఅప్పారావు ,తాతశ్రీను,కొమ్మినేని వెంకటేశ్వర్లు, కోలేటి పెద్ద బ్రహ్మం ,కోలేటి చిన్న బ్రహ్మం కొల్లి సైదులు, కంభం సత్యం తదితరులు ఉన్నారు.





# భారత్ హ్యుందాయ్ నిరుద్యోగులకు జాబ్ మేళా

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,** భద్రాద్రికొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ యువకులకు భారత్ హ్యుందాయ్ ప్రైవేట్ లిమిటెడ్, కొత్తగూడెం నందు పనిచేయుటకు మొత్తం (10) ఖాళీలకు గాను ఉద్యోగాలు కలిపించేందుకు, ఉపాధి కల్పనా శాఖా ఆధ్వర్యంలో డిసెంబర్ 22 అనగ సోమవారం నాడు జాబ్ మేళ, భారత్ హ్యుందాయ్ ప్రైవేట్ లిమిటెడ్ చుంచుపల్లి , కొత్తగూడెం షోరూమ్ , నందు నిర్వహించ బడుతుంది. కావున ఈ సదావకాశాన్ని 22 నుండి 30 సంవత్సరముల గల నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పనశాఖాధికారి కొండపల్లి శ్రీరామ్ తెలియచేయుచున్నారు. కావున అభ్యర్థులు ఉదయం 10.00 గంటల నుంచే ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో వచ్చి తమ పేరు నమెదు చేసుకోగలరు. సంప్రదించవలసిన నెంబర్ హెచ్ ఆర్ సెల్ నెంబర్ : 7036902902 ఫోన్ చేయగలరని జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ భద్రాద్రి కొత్తగూడెం వారు తెలియజేసినారు.



# సిపిఐలో చేరిన కోడిపుంజుల వాగు సర్పంచ్ మహేశ్వరి..

- కండువా కప్పి ఆహ్వానించిన కూనంనేని...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,**కోడిపుంజుల వాగు నూతన సర్పంచ్ అజ్మీర మహేశ్వరి శ్రీనివాస్ శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) లో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయం లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివ రావు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సిపిఐ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాజాగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కోడిపుంజుల వాగు సర్పంచ్ మహేశ్వరి సిపిఐ లో చేరారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామ పంచాయతీ పాలన ముందుకు సాగాలని, రాగద్వేషాలకు తావు లేకుండా పారదర్శకతతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పేదల పక్షాన అనునిత్యం పోరాడే సిపిఐ కుటుంబం లోకి రావడం అభినందనీయం అనీ, ప్రజల పక్షాన చేపట్టే ప్రతి మంచి కార్యక్రమం వెనుక సిపిఐ అండదండలు ఉంటాయని అన్నా రు.మహేశ్వరి చేరికతో స్థానిక సంస్థల్లో మరింత బలం పెరిగిందని చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీశం శెట్టి పూర?చంద్రరావు, గుండాల నాగరాజు. మన్యం వెంకన్న అజ్మీర రాములు నాయక్, అజ్మీర శ్రీనివాస నాయక్ బాదావత్ వెంకటరామ్, బాదా వత్ రాములు బాదా వత్ రాంజీ, గూగులోత్ రాములు, బాదావత్ లక్పతి, బానోత్ చందు అజ్మీరా బాలు, అజ్మీర క ృష?, తేజవత్ రమేష్. లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## టీజీ టీడబ్ల్యూఆర్డీసీ పాల్వంచ లో జాతీయ సదస్సు...

- ముఖ్య అతిథిలుగా పి. అజయ్ కుమార్ మేనేజర్, మహేందర్ ఎస్ .ఈ (ఆపరేషన్స్)
- డాక్టర్ జి. పాల్ దేవదానం ఫిజిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ ,యెమ్మిగనూర్, కర్నూలు ఏపీ.
- అంశం : విక్షిత్ భారత్ 2047 కోసం శక్తి పరిరక్షణ స్థిరత్వం.
- టాపిక్: ఎనర్జీ కన్సర్వేషన్ అండ్ సస్టైనబిలిటీ ఫర్ విక్షిత్ భారత్ 2047




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,**ఇంధన పొదుపు వారోత్సవాలు అంటే విద్యార్థులు కు విద్యుత్, ఇంధన పొదుపు ఆవశ్యకతపై అవగాహన కల్పించడం, దీనికోసం జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలను నిర్వహిస్తోంది, ఇందులో భాగంగా ర్యాలీలు, పోస్టర్ విడుదలలు, విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తూ 5 స్టార్ రేటింగ్ పరికరాలు, ఎల్ ఇ డీ లైట్లు వాడటం, అవసరం లేనప్పుడు స్విచ్ ఆఫ్ చేయడం వంటివి ప్రోత్సహిస్తున్నారు.
ముఖ్య ఉద్దేశ్యం ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేయడం అంటే రెండు యూనిట్లు ఉత్పత్తి చేయడంతో సమానం అని, విద్యుత్ పొదుపు వల్ల ఇంధనం ఆదా అవుతుందని అవగాహన కల్పించడం. భవిష్యత్ తరాలకు వెలుగునివ్వడానికి ఇంధన పొదుపు మనందరి సామాజిక బాధ్యత అని తెలియ చేసారు .
కళాశాల ప్రిన్సిపాల్ పి.అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ ఆర్ సంగీత, ఏవో రాంబాబు, ఫిజిక్స్ హెచ్ .ఒ .డీ జి సునీత, కె.మానస కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిచి మొక్కు సమర్పణ...



**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి** :ప్రొద్దుటూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా శ్రీ మొగిలి క ృష?య్య అఖండ గణ విజయం సాధించడంతో మొక్కు తీర్చుకోవడం కోసం ప్రొద్దుటూరు గ్రామంలోని బీసీ కాలనీవాసులు (వడ్డెర కాలనీ) ప్రొద్దుటూరు మహిళలు గ్రామం నుంచి పాదయాత్రగా బయలుదేరి చింతకాని గ్రామం దగ్గర ఉన్న శ్రీ కొత్త వెంకన్న స్వామి (వెంకటేశ్వర స్వామి) గుడి వరకు పాదయాత్రగా బయలుదేరి స్వామికి మొక్కులుచెల్లించడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,**జిల్లా పర్యాటక రంగం అభివ ృద్ధిలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు భాగస్వాములు కావాలి – – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలో పర్యాటక రంగం అభివ ృద్ధి, వివిధ అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్త ృతంగా చేరవేసే బాధ్యతను సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు స్వీకరించి, యువతలో చైతన్యం కలిగించే విధంగా భాగస్వాములుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా పర్యాటక రంగ అభివ ృద్ధి, ముక్కోటి సందర్భంగా నిర్వహించనున్న ఏరు రివర్ ఫెస్టివల్ను విజయవంతం చేయడానికి చేపట్టవలసిన చర్యలపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రక ృతి సౌందర్యం, ఆధ్యాత్మికత, గిరిజన సంస్కృతి సమ్మేళనంగా ఉన్న జిల్లాగా గుర్తింపు పొందిందని అన్నారు. జిల్లాలోని పగిడేరు వేడి నీళ్లు, గోదావరి నది పరివాహక ప్రాంతాలు, కనిగిరి గుట్టలు, కిన్నెరసాని అడవీ ప్రాంతాలు వంటి అనేక విశిష్టమైన పర్యాటక కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతాలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పర్యాటక పటంలో స్థిరపరచడానికి విస్త ృత స్థాయి ప్రచారం అత్యవసరమని అన్నారు.
పర్యాటక రంగ అభివ ృద్ధి ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలాన్ని చేకూర్చవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పర్యాటకుల రాక పెరిగితే హోటళ్లు, రవాణా, హస్తకళలు, స్థానిక వ్యాపారాలు అభివ ృద్ధి చెందుతాయని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాలను ఎకో టూరిజం హబ్‌లుగా అభివ ృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందని వివరించారు.
పర్యాటక రంగంలో సోషల్ మీడియా పాత్ర కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను వీడియోలు, ఫోటోలు, కథనాల రూపంలో డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు చేరవేస్తే జిల్లాకు విశేష గుర్తింపు లభిస్తుందని అన్నారు. యువతను లక్ష్యంగా చేసుకుని సానుకూల సందేశాలతో జిల్లాను ప్రమోట్ చేయాలని సూచించారు.
ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఏరు రివర్ ఫెస్టివల్ను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా
22వ తేదీన బెండలపాడు లోని కనిగిరి గుట్టల ట్రెక్కింగ్,
23వ తేదీన కిన్నెరసాని రివర్ వాక్ ముత్తాపురం నుండి మొతలగూడెం బ్రిడ్జి వరకు సుమారు మూడున్నర కిలోమీటర్ల వాకింగ్ కార్యక్రమం,
24వ తేదీన పాల్వంచలోని శ్రీనివాస్ గిరి గుట్ట ట్రెక్కింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.
అదేవిధంగా 26వ తేదీన దుమ్ముగూడెం మండలం బొజ్జిగుప్పలో సాయంత్రం 4.30 గంటలకు ట్రైబల్ ఈవినింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ న ృత్యాలు, సంస్కృతి, జీవన విధానాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. 27వ తేదీన భద్రాచలం గోదావరి నది ఒడ్డున సాంస్క ృతిక కార్యక్రమాలు, ఆసక్తి గల యువత ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు అని తెలిపారు.
28వ తేదీన గోదావరి నది ఒడ్డున సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు, 29వ తేదీన పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాంస్క ృతిక కార్యక్రమాలు, 30వ తేదీన వైకుంఠ ద్వార దర్శనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.
పర్యాటకుల సౌకర్యార్థం గోదావరి నది ఒడ్డున క్యాంపులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమాలన్నింటిలో ఆసక్తి గల యువత, పర్యాటకులు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు జిల్లాలో జరుగుతున్న పర్యాటక, అభివ ృద్ధి కార్యక్రమాల ప్రచారంలో భాగస్వాములై, విస్త ృత స్థాయిలో ప్రజలకు చేరవేసి జిల్లా అభివ ృద్ధికి తోడ్పడాలని కోరారు. యువతను చైతన్యపరచే విధంగా సానుకూల ద ృక్పథంతో కార్యక్రమాలను ప్రచారం చేయాలని సూచించారు.
ఈ సమావేశంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు పాల్గొన్నారు.

# పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కానఫరెన్స్ ద్వారా సమీక్ష

- నిర్వహించిన జిఎం (పర్సనల్) వెలౌర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 20,** ప్రధాన కార్యలయ జిఎం(పర్సనల్) వెలౌరే, సిఎస్ఆర్ ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్ (పర్సనల్) వెలౌరే అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో శనివారం నాడు వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు.ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) వెలౌరే, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కారుణ్యనియామకాల ద్వారా సంస్థలో నియామకమయ్యే వారసుల కు సంబందించిన ఓఎస్ఎల్ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని,సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ యొక్క జీవన్ ప్రమాన్ (డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్) రెన్యూవల్ ల గురించి ఈపిఆర్ నందు ఉద్యోగి జీవిత భాగస్వామి/ కుటుంబ సభ్యుల యొక్క పూర్తి వివరాలను నమోదు చేయటం విషయాల గురించి సమీక్షించి, కారుణ్య నియమకాలు టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియలను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) వెలౌరే, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం (పర్సనల్) లు కేసా నారాయణ రావు,ఎస్.వేంకటేశ్వర రావు బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కే.ప్రవీణ్ కుమార్, సీనియర్ పిఓలు ఎం.శ్రీనివాస్, బి.రణదీప్ గౌడ్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్. సుజ్ఞాన్, సీనియర్ అసిస్టంట్ ఎం.శ్యామ్ కిరణ్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కానారేన్స్ ద్వారా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు తలనొప్పిగా మారిన నాయకుల పనితీరు

- ఒకే పార్టీలో ఉంటూ ఎన్ని పోటు రాజకీయాలు
- సర్పంచుల సన్మాన సభలో బయటపడ్డ వర్గ విభేదాలు



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గజూలూరుపాడు మండలంలో మూడో విడత పంచాయతీ ఎన్నికల అనంతరం నిర్వహించిన సన్మాన కార్యక్రమం రాజకీయ ఉద్రిక్తతలకు దారి తీసింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శుక్రవారం ఎల్లంకి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గెలిచిన ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే శాలువాలు, పూలదండలతో సన్మానం చేస్తుండగా పాపకొల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ బాదావత్ రాంబాబు సహా ఆయనకు చెందిన వార్డు సభ్యులు సన్మానాన్ని బహిరంగంగా తిరస్కరించారు. 'నీ సన్మానం వద్దు.. నీ నాయకత్వం వద్దు' అంటూ ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను నిలదీశారు.ఒకే పార్టీలో ఉండి తమను ఓడించేందుకు ప్రయత్నం చేసిన లేళ్ల వెంకటరెడ్డిని పక్కన పెట్టుకుని సన్మానం చేయడం ఏంటని ప్రశ్నించారు. పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తితో కలిసి తమకు సన్మానం చేయడం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. తన సొంత పంచాయతీలోనే ఓడిపోయిన వ్యక్తిని లీడర్‌గా ఎలా భావించాలంటూ తీవ్ర అభ్యంతరం తెలిపారు.సర్పంచ్ వర్గం కార్యక్రమం నుంచి నిష్క్రమించేందుకు ప్రయత్నించగా ఎమ్మెల్యే వారిని బ్రతిమిలాడినా వారు ససేమిరా అంటూ వెళ్లిపోయారు. వీరితో పాటు మరో మూడు నాలుగు గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు, పాలకవర్గ సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నట్లు సమాచారం.పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను సరిచేయడంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విఫలమయ్యారని, అసలు ఈ పరిస్థితికి ఆయనే కారణమన్న విమర్శలు కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. సన్మాన కార్యక్రమమే పార్టీ చీలికలను బయటపెట్టిందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా సంద్రుగు స్రవంతిసతీష్.



**డిసెంబర్ ( సీ కే న్యూస్) చేగుంట:**తెలంగాణ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా చేగుంట పట్టణానికి చెందిన సంద్రుగు స్రవంతి సతీష్ గెలుపొందగా, చేగుంట మండల వివిధ గ్రామాల నూతన సర్పంచులు చేగుంట సర్పంచ్ స్రవంతిసతీష్ నీ ఏకగ్రీవం గా శనివారం వడియారం మైనంపల్లి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారికంగా ఎన్నుకోవడం జరిగింది. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోనీ కాంగ్రెస్, బిజెపి, బిఅర్ఎస్ పార్టీల తరపున గెలిచిన సర్పంచుల కూడికను ఏర్పాటు చేసి వారి ప్రోద్బలంతో మండల సర్పంచ్ ల పొరం అధ్యక్షులుగా సంద్రుగుస్రవంతి, సతీష్ ని ఎన్నుకోవడం జరిగింది. వీరితో పాటు మండల ఉపాధ్యక్షులుగా గుర్జా కుంట సుకన్య నాగులు, ప్రధాన కార్యదర్శి గా, కోండి రాజ్యలక్ష్మి స్వామి, ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్, చేగుంట మార్కెట్ కమిటీ అధ్యక్షులు తాడేపు వెంగల్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్, చేగుంట మండల్ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, మహేష్, చందాయిపెట్ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, కిష్టపూర్ సర్పంచ్ జ్యోతి శ్రవణ్, పోలిమామిడి సర్పంచ్ రాయపల్లి శ్రీనివాస్ రెడ్డి, చిన్న శివనూర్ సర్పంచ్ సుంచన్ కోట వరలక్ష్మి,అన్నంతసాగర్ సర్పంచ్ శ్రీధర్, కన్యారం సర్పంచ్ కర్రే పుష్ప,, రెడ్డిపల్లి సర్పంచ్ నర్సిములు,సోమ్లా తండా సర్పంచ్ ప్రవళిక రమేష్,తిమ్మాహి పల్లి సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ,సీనియర్ నాయకులు పూర్ర ఆగమయ్యా, యూవనాయకులు సంద్రుగు శ్రీకాంత్, సంద్రుగు రాజు, కన్యారం సతీష్,రామలింగం,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నూతన సర్పంచులకు సన్మానం

- లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో సన్మానం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవిపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబరు 20,**కొత్తగూడెం నియోజకవర్గం మాజీ మంత్రి కొత్తగూడెం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వనమావెంకటేశ్వరరావు నాయకత్వంలో 17 డిసెంబర్ 2025న జరిగిన స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్అభ్యర్థి గట్టుమల్ల గ్రామపంచాయతీ నుండి గెలుపొందిన బట్టు కనకరాజు ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ నుండి ఉప సర్పంచ్ గా ఎన్నుకోబడిన ఎర్రబడి శ్రీను గడ్డిగుట్ట గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్గా ఎన్నుకోబడిన బట్టు స్వరూప ని బి ఆర్ ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ వార్డు మెంబర్ శ్రీకాంత్ నాయక్ , మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, మాజీ సర్పంచులు కోరెం చంద్రశేఖర్, తాడూరి రజాక్,బి ఆర్ ఎస్ నాయకులు పొదిలి వెంకటాచలం గోనె సురేష్, భానోత్ రవి ,లావుడియా ప్రసాద్, లావుడియా వెంకటేష్, బట్టు రవి, లావుడియా ప్రసాద్, గట్టు మల్ల వార్డ్ నెంబర్లు పడిగా నాగరాజు, చీమల రవీందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్..బాబ్జి ప్రసాద్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలంలోని నాగులవంచ సొసైటీ కార్యాలయం వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ బాబ్జి ప్రసాద్ సందర్శించారు .తేమశాతం మరియు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. క్రింద స్థాయి సిబ్బందికి సూచనలు చేసినారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసరావు ,గ్రామ జిపిఓలు ఉద్దండు సాహెబ్, షేక్ లాల్ జాన్ పాషా తదితరులు ఉన్నారు.

# ఉత్తర, దక్షిణ భారత దేశానికి అనుసంధానం ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి ...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- కొత్త సంవత్సరంలో సంతోషదాకరమైన ట్రాఫిక్ ఫ్రీ నేషనల్ హైవే ప్రయాణం
- సంక్రాంతి నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి
- ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే, ఆర్.ఓ.బీ నిర్మాణ పనులను కలెక్టర్ తో కలిసి తనిఖీ చేసిన మంత్రి తుమ్మల



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -21 :ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం తో పాటు ఉత్తర భారతదేశం, దక్షిణ భారత దేశానికి అనుసంధానం చేసే ప్రత్యేక మార్గంగా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.

మంత్రి, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను, మున్నేరు బ్రిడ్జి వంతెన పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల పై మంత్రి, అధికారులకు పపలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి సంక్రాంతి నాటికి పూర్తి అవుతుందని మంత్రి తెలిపారు.

ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి, రాజమండ్రి వరకు ఉపయోగపడుతుందని అన్నారు.

ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు సంక్రాంతి నాటికి పూర్తియితే హైదరాబాద్ నుండి రాజమండ్రి వైజాగ్ వెళ్ళే వారు విజయవాడ వెళ్లకుండా ఖమ్మం దేవరపల్లి హైవే పై 150 కిలో మీటర్ల ప్రయాణం ఆదా అవుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లా అభివృద్ధిలో నేషనల్ హైవే లు ప్రగతి బాటలు వేస్తాయి మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

కొత్త సంవత్సరంలో సంక్రాంతి నాటికి ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.

కొత్తసంవత్సరంలో కొత్త నేషనల్ హైవ్ పై ప్రయాణం సంతోషదాయకంగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అకౌంటెంట్ గా ఎంపికైన గడ్డమీది లెనిన్ కుమార్

**3 ప్రభుత్వ నియామక పరీక్షల్లో ఉత్తీర?త**



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్-21:ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 3 ఫలితాలలో ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు గ్రామానికి చెందిన గడ్డిమీది లేనిన్ కుమార్ సీనియర్ అకౌంటెంట్ గా ఎంపిక అయ్యారు.

గడ్డిమీది లెనిన్ కుమార్ ప్రస్తుతం గ్రూప్ 4 అధికారి జూనియర్ అకౌంటెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో కారేపల్లిలో ఫారెస్ట్ బీట్ అధికారిగా విధులు నిర్వహించారు. ఫారెస్ట్ బీట్ అధికారిగా గ్రూప్ 4 జూనియర్ అకౌంటెంట్ గా పరీక్షల్లో ఎంపికైన లెనిన్ కుమార్ నేడు గ్రూప్ 3 ఫలితాల్లో ఉత్తీర?త సాధించి, సీనియర్ అకౌంటెంట్ గా ఎంపిక కావడం జరిగింది.

# ప్రపంచ స్థాయి పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి..

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -21:ప్రపంచ స్థాయి పోటీలకు మన విద్యార్థులను సన్నద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శనివారం ఖమ్మం నగరం బల్లేపల్లి లోని ఎస్.ఎఫ్.ఎస్. స్కూల్లో జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 900 ఎగ్జిబిట్స్ జిల్లా స్థాయి వైజ్ఞానిక ఎగ్జిబిషన్ కు రావడం మన పిల్లల సృజనాత్మకతకు నిదర్శనమని, ఇది చాలా సంతోషకరమని అన్నారు. విజ్ఞాన ప్రదర్శనల వల్ల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని అన్నారు.

గ్రామీణ ప్రాంతంలో తల్లిదండ్రులు పడిన కష్టాలను చూసి కొంత మంది ఆడపిల్లలు ఆలోచించి వ్యవసాయ పనులను ఒకే యంత్రం చేసేలా తయారు చేశారని తెలిపారు. సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం విజ్ఞానాన్ని వినియోగిస్తూ చిన్న, చిన్న యంత్రాలను విద్యార్థులు తయారు చేయడం మంచి పరిణామం అని అన్నారు.

దేశ మాజీ రాష్ట్రపతి మహనీయులు అబ్దుల్ కలాం చిన్నతనంలో సరిగ్గా ఆహారం లేకపోయినా బాగా చదువుకొని దేశ అత్యున్నత స్థాయికి చేరుకున్నారని, అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు గొప్ప గొప్ప ఆలోచనలు చేయాలని, కలలు కనండి, వాటిని సాకారం చేసుకోవాలని మంత్రి సూచించారు.

ఖమ్మం జిల్లా విద్యారంగంలో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్య లేకపోతే ఎటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఉపయోగం ఉండదని, మన పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని అన్నారు.

విద్యా ప్రమాణాలు పెరగడానికి ఉపాధ్యాయులకు కూడా అవసరమైన శిక్షణ ఎప్పటికప్పుడు అందించాలని, ప్రపంచంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యా బోధనలో మార్పులు చేసుకుంటూ విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధం చేయాలని మంత్రి తెలిపారు. విద్యా వ్యవస్థలో ఎటువంటి అవసరం ఉన్న వెంటనే విద్యాశాఖ అధికారులు కలెక్టర్ ను సంప్రదించాలని అన్నారు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎస్.ఎఫ్.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఇన్ స్పైర్ వైజ్ఞానిక ఎగ్జిబిషన్ కార్యక్రమానికి 900 పైగా ఎగ్జిబిట్స్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పిల్లలో సైంటిఫిక్ టెంపర్ పెంపు కోసం ఇటువంటి వైజ్ఞానిక ఎగ్జిబిషన్స్ ఉపయోగపడ్తాయని అన్నారు.

సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మన చదువు ఏ విధంగా ఉపయోగ పడుతుందో ఆలోచించాలని, పాఠశాలలో చదివిన పరిజ్ఞానం ప్రాక్టికల్ గా ఎక్కడ ఎలా వాడాలి అనే అంశాన్ని విద్యార్థులు లోతుగా ఆలోచించాలని, అప్పుడే చదువు మనకు బాగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో మంత్రి వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిఈవో చైతన్య జైని, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, కార్పొరేటర్లు మల్లీదు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళీ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

- రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి.. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్
- జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం , డిసెంబర్ - 21:%రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృషా?రావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు.

రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని అన్నారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని మంత్రి తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెలాఖరు లోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని మంత్రి తెలిపారు.



రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని మంత్రి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

వీడియో కానారేన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, హిట్ అండ్ రన్ క్రింద ప్రభుత్వ ఎక్గ్రేషియా కొరకు జిల్లా నుండి 25 క్లెయిమ్ లు ఆన్లైన్ ద్వారా సమర్పించినట్లు, వాటి పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు.

అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారి ఆక్రమణలపై చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు.

జిల్లాలో వాహనాల విషయమై, ఫిట్ నెస్ లేని వాహనాలు, ఎంత కాలం నుండి ఉన్నవి, 6 నెలలకు పైగా ఫిట్ నెస్ లేకుండా ఉన్న వాహనాలు, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా రవాణా శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. డి. రామారావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు మంత్రి తుమ్మల కి ఆహ్వానం...

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి శ్రీ దామోదర్ ఖమ్మం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని మర్యాదపూర్వకంగా కలిసి, ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు అధికారికంగా ఆహ్వానం అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, ముక్కోటి ఏకాదశి వంటి మహత్తర ఆధ్యాత్మిక పర్వదినాలు ప్రజలలో భక్తి, శ్రద్ధ, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఘనంగా నిర్వహించాలని దేవస్థాన అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా ఆలయ ఆచారాలు, పూజా విధానాలు, ఉత్సవ కార్యక్రమాలు పురాతన సంప్రదాయాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అదేవిధంగా, ఉత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, దర్శన సౌకర్యాలు, శాంతి భద్రతలు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించబడేలా అందరూ కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## ఓవర్సీస్ స్కాలర్షిప్ కొరకు ఆన్లైన్ దరఖాస్తు సమర్పించాలి.....

- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్
- విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే మైనారిటీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -21:ఎంపిక చేయబడిన విదేశీ యూనివర్సిటీ లలో అడ్మిషన్ పొంది ఉన్న మైనారిటీ విద్యార్థులు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, పార్శిలు) సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం కొరకు ఆన్లైన్ చేసిన దరఖాస్తులను 2026 జనవరి 31 లోగా సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని మైనారిటీ విద్యార్థులకు ముఖ్య మంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్షిప్ ఆర్థిక సహాయం కోసం విదేశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేయుటకు ఇంజనీరింగ్ డిగ్రీలో 60 శాతం, డాక్టరేట్ చేయుటకు పీజీలో 60 శాతం మార్కులు వచ్చి 2025 జూలై 1 నుండి 2025 డిసెంబర్ 31 వరకు అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, సింగపూర్, న్యూజిలాండ్, సౌత్ కొరియా ల్లోని విశ్వ విద్యాలయాలలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

దరఖాసుదారుల కుటుంబ సంవత్సర ఆదాయం 5 లక్షల లోపు ఉండాలని,


%ఘఘ్.వశ్రీఖఅస్త్రుఖువజూఖం.ఎస్త్రస్త.స్త్రశీజ.అఅ% లో దరఖాస్తు చేసుకొని ఆన్లైన్ లో సమర్పించిన దరఖాస్తును సంబంధిత ధృవీకరణ పత్రాలతో జతచేసి 2026 జనవరి 31 లోపు ఖమ్మం కలెక్టరేట్ లోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యువజన సంఘాల నుండి క్రీడా సామాగ్రి కొరకు దరఖాస్తుల ఆహ్వానం

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వశాఖ 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను మేర యువ భారత్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ చేయుటకు ఉమ్మడి ఖమ్మం జిల్లాల యువజన సంఘాల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మేర యువ భారత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మై భారత్ వెబ్ సైట్ లో రిజిస్టర్ అయిన ఉమ్మడి జిల్లాలు అనగా ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలోని యువజన సంఘాలు మేర యువ భారత్ కేంద్రంలో అనుసందనమైన యువజన సంఘాలు ,మహిళ మండలిల నుండి దరఖాస్తు ఈ నెల 31 వ తేదీ లోగా మేర యువ భారత్ కేంద్ర లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. క్రీడా సామాగ్రికి దరఖాస్తు తో యువజన సంగం మై భారత్ వెబ్సైట్ రిజిస్ట్రేషన్ జిరాక్స్ తో పాటుగా వారి యొక్క బైలాస్ కాపీని కూడా జత చేయాలి, అదే మాదిరిగా గత కాలంలో వారు చేసినటువంటి కార్యక్రమాల పత్రికా ప్రకటనలు, ఫోటోలు జత చేయాలి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి యువజన సంఘాలకు, మహిళ మండలిలకు క్రీడా సామగ్రి ఇవ్వనునట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు మేర యువ భారత్ కేంద్రం కార్యాలయంలో లేదా 8790601617, o91 90004 32563 ఫోన్ నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## యాప్ ద్వారా యూరియా కొనుగోలు సులభతరం...

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడకుండా చర్యలు
- మొబైల్ ఫర్టిలైజర్ యాప్ పై రైతులకు, ఎరువుల డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్-21:**యాప్ ద్వారా యూరియా కొనుగోలు, విక్రయం సులభతరం అవుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ లో మొబైల్ ఫర్టిలైజర్ యాప్ పై రైతులకు, ఎరువులు డీలర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ యూరియా లభ్యతపై రైతులకు ఎటువంటి అనుమానాలు, అపోహలు అవసరం లేదని, ప్రతి రైతుకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో అందిస్తున్న యూరియా రైతులకు పారదర్శకంగా చేరాలని భావించిన ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ ప్రవేశ పెట్టిందని అన్నారు. యూరియా బుకింగ్ యాప్ నందు రైతులు పట్టాదారు పాస్ పుస్తకంతో లింక్ చేసుకున్న ఫోన్ నెంబర్ తో లాగిన్ కావాలని అన్నారు. పాస్ పుస్తకంతో ఫోన్ నెంబర్ లాగిన్ కాని పక్షంలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

రైతులు తమ ఇంటి వద్ద నుంచి యూరియా బుక్ చేసుకుని ఎరువుల షాప్ కు స్వయంగా వచ్చి లేదా ఇతరులతో తమ బుక్ చేసుకున్న బస్తాల వివరాలు, ఓటిపి చెప్తే షాప్ యజమానులు యూరియా సరఫరా చేస్తారని, ఈ యాప్ ఉపయోగించ డం వల్ల రైతుల సమయం వ ృధా కాదని, లైన్లలో నిలబడకుండా సరైన సమయంలో వచ్చి యూరియా తీసుకొని వెళ్లవచ్చని అన్నారు.

ఎకరంలోపు విస్తీర?ం ఉన్న రైతులకు ఒక దఫాలో, ఒక ఎకరం నుంచి 5 ఎకరాల లోపు విస్తీర?ం ఉన్న రైతులకు రెండు దఫాలలో, 5 నుంచి 20 ఎకరాల లోపు విస్తీర?ం ఉన్న రైతులకు మూడు దఫాలలో, 20 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర?ం ఉన్న రైతులకు నాలుగు దఫాలలో అవసరమైన యూరియా సరఫరా చేయడం జరుగు తుందని, ప్రతి దఫా సరఫరాకు మధ్య 15 రోజుల గ్యాప్ ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.

యాప్ విధానం ద్వారా రైతులు అవసరానికి మించి యూరియా తీసుకొని వెళ్లి స్టాక్ పెట్టుకోవడం నియంత్రించవచ్చని, చిన్న సన్న కారు రైతులకు ఎటువంటి యూరియా కొరత రాకుండా ఉంటుందని తెలిపారు.

యాప్ ద్వారా యూరియా విక్రయాలు జరుగుతాయని, ఎరువుల డీలర్ లు తమ వద్ద అందుబాటు లో ఉన్న స్టాక్ వివరాలను తమ లాగిన్ ఐడిలో నమోదు చేయాలని, ఎరువుల డీలర్లు రెగ్యులర్ గా ఎప్పటి కప్పుడు స్టాక్ వివరాలను అప్ డేట్ చేస్తూ ఉండాలని అన్నారు.

ధాన్యం కొనుగోలులో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన చర్యలు ఉంటాయని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ మరో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇంకా పెండింగ్ ఉంది అనడంలో అదనపు కలెక్టర్ అనుమానం వ్యక్తం చేశారు. మన రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయడంలో ఎటువంటి సమస్య లేదని, ఇతర ప్రాంతాల నుంచి ఎట్టి పరిస్థితులలో ధాన్యం అనుమతించవద్దని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు మరొక సారి క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఎక్కడ కూడా ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, డీసీఓ గంగాధర్, ఎరువుల డీలర్లు, రైతులు, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## అన్‌క్లెయిమ్డ్ ఆర్థిక ఆస్తుల పరిష్కారం కోసం 3 నెలల ప్రత్యేక ప్రచారం "మీ సొమ్ము - మీ హక్కు"... ఎల్డిఎం రవి ప్రసాద్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాల ప్రకారం, ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తుల పరిష్కారం కోసం అక్టోబర్ డిసెంబర్ వరకు జాతీయ స్థాయిలో "మీ సొమ్ము - మీ హక్కు" అనే నినాదంతో ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు ఎల్డిఎం ఏ. రవి ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక అవగాహనా శిబిరాన్ని నిర్వహించినట్లు ఎల్డిఎం అన్నారు. పౌరులు తమ క్లెయిమ్ చేయని బ్యాంక్ డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్స్ మరియు ఇన్సూరెన్స్ సొమ్మును సులభంగా పొందేలా చేయడమే ఈ ప్రచారం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఎల్డిఎం తెలిపారు.

ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ, క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులకు సంబంధించిన అసలైన వారసులు, అవసరమైన పత్రాలతో తమ బ్యాంకులు లేదా ఇతర సంస్థలను సంప్రదించి, ఈ ప్రచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే, ఈ కాలంలో గరిష్ట స్థాయిలో క్లెయిమ్ చేయని డిపాజిట్ల పరిష్కారం జరిగేలా బ్యాంక్ అధికారులు ప్రజలకు, ప్రభుత్వ విభాగాలకు మరియు ఇతర వాటాదారులకు పూర్తి సహకారాన్ని అందించాలని ఆయన సూచించారు.

ప్రజలు తమ క్లెయిమ్ చేయని నిధులను సెటిల్ చేసుకోవడానికి ఈ ప్రచారాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. శిబిరంలో పాల్గొన్న సంస్థలు స్టాళ్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు సేవలు అందించాయి. ఈ సందర్భంగా అతిథుల చేతుల మీదుగా అర్హులైన క్లెయిమ్ దారులకు సెటిల్మెంట్ పత్రాలను పంపిణీ చేశారు.

ఈ శిబిరంలో ఎస్బిఐ రీజనల్ మేనేజర్ బి. రాజశేఖర్, యుబిఐ డిప్యూటీ రీజనల్ మేనేజర్ టి. సర్వేష్, టిజిబి రీజనల్ మేనేజర్ ఎ. ప్రసన్న కుమార్, జిల్లాలోని వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 22న వరదలు, పరిశ్రమ ప్రమాదాలపై మాక్ డ్రిల్ నిర్వహణ ....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఖమ్మం అర్బన్ మండలంలోని బొక్కల గడ్డ గ్రామ ప్రజల తరలింపు
- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను గ్రౌండ్ ఫ్లోర్ నుంచి టాప్ ఫ్లోర్ తరలింపు
- వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -21**
జాతీయ విపత్తుల నిర్వహణ అధారిటీ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం డిసెంబర్ 22న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఖమ్మం జిల్లాలో వరదలు, పరిశ్రమ ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన కార్యాచరణపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఖమ్మం జిల్లాలోని 2 ప్రదేశాలలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం బొక్కలగడ్డ ప్రాంత ప్రజలను ఖమ్మం నయాబజార్ లోని జడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించడం, ఖమ్మం జనరల్ ఆసుపత్రిలో గ్రౌండ్ ఫ్లోర్ పేషెంట్ల ను టాప్ ఫ్లోర్ కు తరలించడం మాక్ డ్రిల్ చేపట్టామని కలెక్టర్ తెలిపారు.

బొక్కల గడ్డ గ్రామ ప్రజలు తరలింపుకు ఖమ్మం మున్సిపల్ కమిషనర్, ఆస్పత్రి రోగుల తరలింపుకు ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి మాక్ డ్రిల్ పర్యవేక్షణ చేస్తారని అన్నారు. ప్రతిచోట 50 మంది ఆపద మిత్ర వాలంటీర్లు, 20 మంది ఎన్.సి.సి. కేడెట్స్ పాల్గొంటారని తెలిపారు. మార్క్ డ్రిల్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మోడీ బాబు రేవంత్ రెడ్డి ల వ్యూహం

- హైదరాబాదు పై కుట్ర
- కేంద్ర పాలిత ప్రాంతంగా దేశ రెండో రాజధానిగా చేసేందుకు ప్రణాళిక
- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 21 :** ఏదోలాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో శనివారం కుక్క సత్యం అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యమకారుల నాయకుడు బత్తుల సోమయ్య మాట్లాడుతూ.. ఎన్నో దశాబ్దాల పాటు కొట్లాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరాన్ని మనకు కాకుండా చేసే కుట్ర సంకేతాలు , కేంద్ర పాలిత ప్రాంతంగా , దేశ రెండో రాజధానిగా చేసేందుకు ఒక ప్రణాళిక , ఇందులో మోడీ, బాబు, రేవంత్ రెడ్డి ల వ్యూహం ఉన్నట్లు వినిపిస్తున్న వార్తలు ఆందోళనకరంగా ఉన్నాయని , ఎన్నో త్యాగాలు, బలిదానాలకు పాల్పడ్డ తెలంగాణ ప్రజలు అప్రపంతంగా ఉండాలని , వీటిని తిప్పి కొట్టేందుకు సన్నద్ధంగా ఉండాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య పేర్కొన్నారూ. ఇటీవల కాలంలో హైదరాబాద్ నగరంలో చోటు చేసుకుంటున్న అనేక సంఘటనలు వాటిపై వస్తున్న అనేక వార్తల విషయంపై ఆయన స్పందించారు. ప్రత్యేకంగా ఈ అంశంపై బత్తుల సోమయ్య తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా ప్రకటించారు.

జి హెచ్ ఎం సి పరిధిని పరిధిని మరింత విస్తరింప చేసే ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఔటర్ రింగ్ రోడ్ లోపల బయట ఉన్న 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనానికి తెర లేపారని విమర్శించారు. ప్రస్తుతం 650 చదరపు కిలోమీటర్ల ఉన్న జిహెచ్ఎంసి ను ఈ 27 మున్సిపాలిటీలను కలుపుకొని 2000కు పైగా చదరపు కిలోమీటర్ల విస్తీర?ం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న 150 కార్పొరేటర్లకు 300 మంది కార్పొరేటర్ లను ఏర్పాటు చేయనున్నారని అన్నారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు మలి దశ ఉద్యమం సాగుతున్న క్రమంలో శ్రీక ృష? కమిటీ అభిప్రాయ సేకరణ జరుపుతున్న సమయంలో.... హైదరాబాదు ప్రాంతాన్ని కేంద్ర పాలిత ప్రాంతం లేదా దేశ రెండో రాజధానిగా మార్చే కుట్రలు ఆనాడే మొదలయ్యాయని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాంతానికి గుండెకాయ వంటి హైదరాబాద్ మహానగరంపై ఆంధ్ర వలసవాదుల కుట్రలు ఇంకా సాగుతున్నాయి ... అనడానికి ఈ వార్తలు ఒక నిదర్శనంగా చెప్పవచ్చు అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిరావేనపై తల్లిని చంపి బిడ్డను తీసిన చందంగా ఒకనాడు అభివరి?ంచిన ప్రధాని మోడీ , దక్షిణాదిపై తన ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు ఈ కుట్రలో పాలు పంచుకున్నట్లు వార్తల ఆధారంగా గమనించవచ్చు అన్నారు. ఇప్పటికే అనేక హామీలను అమలు చేయకుండా కెసిఆర్ వలే నియంత ృత్వంతో పరిపాలన చేస్తున్న రేవంత్ రెడ్డి ... అనేక గుళ్ళకు , గోపురాలకు వందల కోట్ల విరాళాలను ప్రకటిస్తున్న తీరు తన తన ఏబీవీపీ మూలాలను , మోడీ , బాబుల లోపాయి కారి ఒప్పందాలు..... అనేక వార్తల విశ్లేషణలు గమనిస్తే స్పష్టమవుతుందన్నారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలు, ఉదాహరణకు జిహెచ్ఎంసి విస్తరణ , బాలు విగ్రహం ఆవిష్కరణ , అంత ముందు మార్వాడీల గో బ్యాక్ , ప్రస్తుతం కవిత తన కుటుంబం పై చేస్తున్న ఆరోపణలు ....వంటి చిన్న చిన్న విషయాలలో తెలంగాణ ఉద్యమకారులకు, ప్రజలకు కూడా తమ రహస్య ఏ జెండా పై ద ృష్టి సారించకుండా తమ తెలివితేటలను చూపిస్తున్నారని అన్నారు.ఈ కుట్రలను , కుతంత్రాలను తెలంగాణ సమాజం బట్టబయలు చేయడంతో పాటు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఒక పక్కా ప్రణాళికలో భాగంగానే ముందుగా హైదరాబాదు భౌగోళిక స్వరూపంతో పాటు వాతావరణాన్ని కూడా మార్చే ప్రక్రియను వేగ వంతంగా ప్రారంభించారని ఆరోపించారు. సుమారు 300 కోట్లతో హైదరాబాదులో భారీ టన్నెల్ అక్వేరియం ను ప్రైవేట్ భాగస్వామ్యం లో మొత్తం 1,75,000 చదరపు అడుగుల విస్తీర?ంతో నిర్మించే దీనిని వచ్చే ఏడాది అందుబాటులో తెచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నారు. అదేవిధంగా రెండు లక్షల కోట్లతో హైదరాబాదు మహానగరం సుందరీకరణ పనులు ఇందులో భాగంగానే చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి డి పీ ఆర్ సిద్ధం చేసే పనిలో అధికారులు నిమగ్న మైయినట్లు వార్తల సారాంశం... కాగా , ఫ్యూచర్ సిటీ నిర్మాణం అనుమానించాల్సిన అంశంగా పరిగణించాలని సూచించారు. ఇంతకు ఎందుకు ఇది ? పారిశ్రామిక పెట్టుబడులను ఆహ్వానించేందుకు అనేది ఒక్క సమాధానం. ఇటీవల తెలంగాణ రైజింగ్ పేరుతో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అనేది ఫ్యూచర్ సిటీ సినిమాకు ట్రైలర్ వంటిదని అర్థమవుతుందన్నారు. హైడ్రా పేరుతో బడా బాబుల తో పాటు పేదవాళ్ల ఇళ్ళను కూడా కూల్చి, స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం .... ఫ్యూచర్ సిటీ పేరుతో శ్రీశైలం బి నాగార్జునసాగర్ హైవే ల మధ్య 30,000 వేల ఎకరాలలో నిర్మించడం అంటే.... ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెట్టుబడిదారులకు మాత్రమే వత్తాసు పలుకుతుందని చెప్పక తప్పదం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేత ృత్వంలో గతంలో హామీలు ఇచ్చిన ప్రజా సంక్షేమ పథకాల అమలును విస్మరించడం విచారకరమన్నారు. జిహెచ్ఎంసి పరిధి పెంచటం , పదవి విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందచేయక పోవటం , ఒక రకపూ వాతావరణం స ృష్టించడమ్, దీనిపై ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసద్ స్పందించక పోవడం , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మౌనంగా ఉండటం పలు అనుమానాలకు తావునిస్తోందని విమర్శించారు. కేంద్ర పాలిత ప్రాంతానికి అసదు , హైదరాబాద్ లేని తెలంగాణ కు రేవంత్ రెడ్డి లకు ముఖ్యమంత్రులుగా చేసే ఏదైనా రహస్య ఆలోచన ఏమైనా ? డీలిమిటేషన్ పై మీటింగ్ దారుస్సలాం లో జరగటం పై కొందరు కార్పొరేటర్ నుంచి వస్తున్న విమర్శలు ....మోడీ, బాబు ,రేవంత్ రెడ్డి ల మధ్య , వీరికి వెన్నుదన్నుగా నిలిచే వెంకయ్య నాయుడు , అసద్ లు లేదా ఆ దేవుడే మన సందేహాలు తీర్చగలరని తెలిపారు. వీటిపై సీఎం రేవంత్ రెడ్డి , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , ఎంఐఎం అధినేత అసద్, బిజెపి నాయకులు జవాబులు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అనుమానాలు నిజమేనని భావించాల్సి ఉంటుందని తెలిపారు.

ఇక్కడ ముఖ్యమైన విషయం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలతోపాటు హైదరాబాద్ నగరాన్ని రక్షించుకోవడంతో పాటు పరిరక్షించుకోవాల్సిన అవశ్యత ఎంతైనా ఉందని చెప్పారు. ముందుగా దీనిపై చర్చలు, సమావేశాలు అనంతరం నిర?యాలు , తీర్మానాలు ఆ తర్వాత ఉద్యమాలు , పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు పాలకుర్తి క ృష?, తునికిపాటి చారి, జంపాని అంజయ్య అంగడి బిక్షం, అంబాల రామారావు, బాలికొండ పాపయ్య, వల్లోజు వెంకన్న, కాలింగ్ గురవయ్య, వడిత్యా రాజేష్ నాయక్, వడ్డేబోయిన వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, నేలపట్ల వీరబాబు, రామ్మూర్తి నాయక్, బిక్షమా చారి, మంగి లాల్, క ృష?మాచారి, సీతమ్మ, బోనగిరి నరసింహారావు, జయమ్మ, మేరే నాగయ్య, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్- 21:**ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేపట్టే ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యధావిధిగా వచ్చే సోమవారం నుండి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ఇట్టి ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేసియున్నట్లు, ఎన్నికల ప్రక్రియ ముగిసినందున తిరిగి ఈ నెల 22న అనగా రేపటి సోమవారం నుండి ప్రతి సోమవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అన్నారు.

ప్రజలు తమ అర్జీలను సమర్పించి, ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## చేగుంట టీఎస్ యూటీ యఫ్ మండల అధ్యక్షులు గా, బాల పోచయ్య



**డిసెంబర్ 20 (సి కే న్యూస్) చేగుంట:** చేగుంట / తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) చేగుంట మండల నూతన కమిటీని మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి.నగేష్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది..

నూతన కమిటీ అధ్యక్షులు వి.బాలపోచయ్య, ఉపాధ్యక్షులు కె.మెహన్. గిరిజ,ప్రధాన కార్యదర్శి: డి. మణిరామ్,కోశాధికారి : వి. శ్రీనివాస్ కార్యదర్శి గా రవిబాబు వి.సురేష్ ఎన్నిక అనంతరం టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ టెట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి విడనాడాలని ,రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలని ,డి ఏ లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు..!

**సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి/పాలేరు :** రాజకీయం అంటే కేవలం పదవులు... అధికార దర్పం మాత్రమే కాదు.. అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ రెవెన్యూ, గ ృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరూపించారు. పార్టీ పటిష్టత కోసం క ృషి చేస్తూ... తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అకాల మరణం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది. శనివారం పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది.

అధికార హోదా మరచి..

అంత్యక్రియల సందర్భంగా మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టారు. తన ప్రియతమ అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి స్వయంగా పాడే మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి తనపై ఉన్న అపారమైన గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా, తన అనుచరుడి కోసం పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు పలకడాన్ని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు.

– పాలేరు శోకసంద్రం...

సీనియర్ నాయకుడు రామిరెడ్డి మ ృతితో పాలేరు గ్రామం మౌన రోదనతో నిండిపోయింది. వేలాదిగా తరలివచ్చిన జనవాహిని మధ్య అంత్యక్రియలు ముగిశాయి. "పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది. నా రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



# ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి.




**రాంబిల్లి సికె న్యూస్ ప్రతినిధి :** ఉపాధి హామీ శ్రామికులతో, సిఐటియు ఇతర ప్రజాసంఘాల నాయకులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, సంవత్సరానికి 200 రోజులు ఉపాధి శ్రామికులకు పనులు కల్పించాలని, రోజు కూలి 600 రూపాయలు పెంచాలని, గత బకాయిలతో పాటు, నాలుగు వారాలుగా చేస్తున్న బకాయిలు డబ్బులు కూడా చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో రాంబిల్లి, మూలజంప గ్రామాలలో ఉపాధి శ్రామికులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి దేవుడు నాయుడు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఈ పథకానికి రామ్ రామ్ పలకాలని అనేక కుట్రలు పన్నుతోందని, ఆ క్రమంలోనే, జాతిపిత మహాత్మా గాంధీ పేరు మార్చి, గాడ్సే వారసులైన వీరు జి రామ్ జి పేరుగా మార్చారని, వీరి ఉద్దేశం ఏమిటో దేశ ప్రజలకు చెప్పాలని అన్నారు. ఉపాధి హామీ నిధులకు సైతం, తగ్గించడమే కాకుండా, రాష్ట్రం 40 శాతం కేంద్రం 60 శాతం గా మార్చడం అంటే, ఈ పథకాన్ని భవిష్యత్తులో అంచలంచలుగా వదులుకునే ఆలోచన తప్ప మరొకటి కాదని అన్నారు. మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు వలన దేశంలో కొట్లాదిమంది నిరుపేదలు కు వంద రోజులు పని గ్యారంటీ అని చట్టం వామపక్షాల ఆధ్వర్యంలో సాధించుకుంటే నేడు ఈ చట్టానికి తూట్లు పొడిచి, 40% ఇతర వర్కులకు, 60 శాతం ఉపాధి శ్రామికులకు అని పేరు చెప్పి, నేడు 10 వారాలుగా కూలి డబ్బులు చెల్లించకపోతే రోజువారి కూలి చేసుకునే కూలీలు ఎలా బ్రతుకుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి నిజంగా శ్రీరాముడు పట్ల అంత చిత్తశుద్ధి ఉంటే, వ్యవసాయ పనులు లేని సమయంలో, ఏడాదికి ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పనులు కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని అప్పుడే వీరు శ్రీరాముడి పేరు నిలుపుకున్న మహనీయులు అవుతారని, అంతేకానీ, ఉన్న ఉపాధిని తగ్గించి, గతంలో కేటాయిస్తాను నిధులను తగ్గించి, శ్రీరాముడి పేరు పెట్టడం అంటే మోసం చేయడం కాక మరేమిటి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తప్పుడు పద్ధతులు మానుకొని ఉపాధి శ్రామికులకు చేతనుండా పని కల్పించాలని, కష్టానికి తగ్గ వేతనం చెల్లించాలని, పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ, గాంధీజీ చిత్రపటాలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చందక రామకృష్ణ, ఎన్ నారాయణరావు, ధోని కాసియా , ఉరుకోటి అప్పారావు , ఉపాధి శ్రామికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

- **పది రోజుల్లో అక్రిడిటేషన్ కార్డుల జీవో**
- **వచ్చే ఏడాది ఇళ్ల స్థలాల కేటాయింపు పై తీపి కబురు**
- **టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** జర్నలిస్టుల చిరకాల వాంఛలైన అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రెవెన్యూ, గ ృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( ఃఔజీఖీ ) జిల్లా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే అనివార్య కారణాల వల్ల అత్యవసరంగా హైదరాబాద్ వెళ్లాల్సి రావడంతో మంత్రి ఫోన్ ద్వారా జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోబోయే కీలక నిర?యాలను ఈ సందర్భంగా వివరించారు.

– త్వరలో అక్రిడిటేషన్ కార్డులు

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ తుది దశకు చేరుకుందని మంత్రి పొంగులేటి తెలిపారు. రాబోయే పది రోజుల్లోనే దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు ( +ూ ) విడుదల చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

ఇళ్ల స్థలాలపై స్పష్టత

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇప్పటికే లోతుగా చర్చించామని మంత్రి పేర్కొన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఉత్తర్వులు, న్యాయపరమైన చిక్కుల వల్ల కొంత ఆలస్యమైందని అయితే వాటన్నింటినీ అధిగమించి వచ్చే ఏడాది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం తరపున తీపి కబురు అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యతని ఆయన ఉద్ఘాటించారు.

సమిష్టిగా ముందుకు సాగాలి

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘం నాయకులను, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ముస్తాబవుతున్న ప్రభుత్వ పాఠశాలలు

**నక్కపల్లి సికె న్యూస్ ప్రతినిధి** పాఠశాలల పరిశుభ్రతతో పాటు విద్యార్థులు కూడా పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యకరంగా ఉంటారనే ప్రధాన ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రభుత్వపాఠశాలల్లో నేటినుండి తలపెట్టిన ముస్తాబు కార్యక్రమాన్ని స్థానిక గురుకుల పాఠశాలలో శనివారం మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్, అదనపు ఎంఈఓ రుత్తల నాగన్నదొర లు లాంఛనంగా ప్రారంభించారు.ప్రిన్స్‌పాల్ ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యక్తిగత శుభ్రత, మంచి అలవాట్లు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ విద్యార్థులలో పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నరేష్ తెలిపారు. పిల్లలకు రోజు వ్యక్తిగత పరిశుభ్రత ను అలవాటుగా మార్చడం నిరంతరం క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలను పెంపొందించడం వంటివి అలవాటు చేయాలన్నారు, శుభ్రమైన యూనిఫాం, బూట్లు ధరించడం,అలవరచుకోవాలన్నారు. గోళ్ళు కత్తిరించుకోవడం, తల దువ్వుకునే రావడం చెవులు ముఖం శుభ్రంగా ఉంచుకోవడం టాయిలెట్ కు వెళ్లి వచ్చాక భోజనానికి ముందు తప్పనిసరిగా సబ్బుతో చేతులు కడుక్కోవడం పరిశుభ్రమైన సురక్షితమైన నీరు త్రాగే అలవాటు పెంపొందించుకోవడం పిల్లలకు అలవాటు చేయాలని ఎం ఈ.వో నరేష్ ఉపాధ్యాయులకు సూచించారు వీటితో పాటు ప్రతీరోజూ పిల్లలు చేయవలసిన బాధ్యతలను ఎం ఈ వో 2 రుత్తల నాగన్నదొర వివరిస్తూ ప్రతీ తరగతి గది వద్ద అద్దం,దువ్వెన,తువ్వాలు సబ్బు,నెయిల్ కట్టర్, హ్యాండ్ వాష్ , బకెట్ ఉంటాయని వాటిని తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు .విద్యార్థులలోనుంచే పరిశుభ్రతను పరిశీలించేందుకు తరగతికి ఒక విద్యార్థినాయకుడిని నియమించడం జరుగుతుందని అన్నారు. చేతులు కడుక్కునే విధానం గోళ్ళు,జుట్టు, వ్యక్తిగత పరిశుభ్రతను తెలిపే చార్టులు పాఠశాల ఆవరణలో ప్రదర్శించాలన్నారు మరుగుదొడ్డి వినియోగంపై పిల్లలకు అర్థమయ్యేలా పోస్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. వారమునకు ఒకసారి లేదా 15 రోజులకు ఒకసారి ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో పరిశుభ్రంగా ఉన్న ఉత్తమ తరగతి గది కి ప్రోత్సాహక బహుమతులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ కి, సన్మానం

**డిసెంబర్ 20(సి కే న్యూస్) చేగుంట** : చేగుంట మండల కేంద్రం లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫీక్ లను ఎస్ సి కాలనీ వాసులు తమ ఆవరణలో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజల విశ్వాసంతో గెలుపొందిన పట్టణ సర్పంచ్ సంద్రుగుస్రవంతి, సతీష్,ఉపసర్పంచ్ రఫీక్, లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యానికి, గ్రామ స్వయంపరి పాలనకు ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి , దుబ్బాక ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి,ఆధ్వర్యంలో లో తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీల బలోపేతానికి చారిత్రాత్మక నిర?యాలు తీసుకున్నాయని పేర్కొన్నారు.

గ్రామపంచాయతీలే,రాష్ట్ర అభివ ృద్ధికి పునాది అని, ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రతి గ్రామాన్ని, అభివ ృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు,




ఈ కార్యక్రమంలో మల సంక్షేమ సంఘం అధ్యక్షులు సిరిగోజి సత్యనారాయణ , ఉపాధ్యక్షులు కర్రే రాములు, సిరిగోజి రమేష్, సత్యనారాయణ, కర్నె నర్సింలు, కర్నె లచ్చయ్య, స్టాలిన్ నర్సింలు, వెంకట్, ప్రసాద్, అశోక్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో జోగుతున్న యువతయథేచ్ఛగా బెల్ట్ షాప్ దందా..!




గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథీరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం లోని పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. మండలంలోని,మండల కేంద్రంలోని జూలూరుపాడు ,సూరారం , బేతాళపాడు, పాపకొల్లు, కాకర్ల, గురువాగు తండా , మొదలగు గ్రామాలలో, తండాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలిసినాయి, అక్కడ విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. పల్లెలు మత్తులో జోగుతున్నాయి, ఈ బెల్ట్ షాపులు అనధికారిక మద్యం కేంద్రాలుగా మారాయి.మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో సామాన్యులు పొద్దంతా పని చేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. మండలంలో బెల్టు షాపుల దందా 'మూడు బాటిళ్లు.. ఆరు కాసులు'గా తయారైంది. ఈ దందా దర్జాగా సాగుతూ, ప్రజలను మద్యానికి బానిసను చేస్తున్నాయి. యువత పెడదారి పట్టడానికి దారితీస్తుంది.మరోవైపు మండలంలోని కొన్ని గ్రామాల్లోనూ బెల్ట్‌షాపుల నిర్వహణకు గ్రామ అభివ ృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వేలం వేస్తున్నారు.

పేరుకే కిరాణా దుకాణం...

మండలంలోని కొన్ని గ్రామాల్లో పేరుకు కిరాణ దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. గ్రామాల్లో పొద్దున పగలు రాత్రి అని తేడా లేకుండా బెల్ట్ షాప్ లో వద్ద పండుగ వాతావరణంలా కనపడుతూ, వైన్ షాప్ మాదిరిగా దొరకని మందు లేదంట్టు, ఇంకా అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ 24 గంటల పాటు బెల్టు షాపుల వద్ద మద్యం దొరుకుతుంది. దీంతో మద్యం ప్రియులకు అదుపు లేకుండా పోతుంది. ముఖ్యంగా రైతులు రోజంతా కూరగాయలు పండించి చేసిన కష్టం కూరగాయల ద్వారా వచ్చిన డబ్బు మద్యానికి పెడుతూ జీవితాలని నాశనం చేసుకుంటున్నారు. మధ్య తరగతి కుటుంబాలు చెందిన వ్యక్తులు అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధిన పాలవుతున్నాయి. దీంతో చుట్టు పక్కల ఉన్న కాలనీ వాసులకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంకా గ్రామం లోపలికి వెళ్తే కిరాణ దుకాణాల్లో, మెడికల్, సొంత ఇళ్లల్లో పెద్ద పెద్ద ఫ్రిడ్జ్‌లు పెట్టుకొని మరీ విక్రయిస్తుండడం కనిపిస్తాయి.మద్యం మత్తులో అక్కడే ఇళ్ల మద్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు అరోపిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో కిరాణ దుకాణాల్లో, మెడికల్లో, రేకుల షెడ్లు వేసుకుని బెల్టు షాపులు నిర్వహిస్తూ జనాల దగ్గర బాగానే డబ్బులు సంపాదిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇంచుమించూ ప్రతి గ్రామంలో మద్యం దుకాణాలు వెలిసి ఊరంతా మద్యం ఏరులై పారుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇక్కడ యువత పూర్తిగా మద్యం మత్తులో బానిసలై బంగారు భవిష్యత్తుని కోల్పోతున్నారని యువతే నేటి ప్రపంచానికి పునాది అనే పదానికి పూర్తిగా విరుద్ధంగా యువత మద్యం మత్తులో ఊగుతున్నారని, అలాగే తాగుడుకు బానిస యువత శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రమాదం ఉందని స్థానికంగా చర్చిస్తున్నారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు, గ ృహింస, మానభంగాలు, కొట్లాట,ఆత్మహత్యలు పెరగడానికి మద్యపానం కారణమవుతుంది.

హిరంగ వేలం ద్వారా బెల్టు షాపులు నిర్వహిస్తూ.. అధిక ధర వసూలు

గ్రామాల్లో బహిరంగ వేలం ద్వారా బెల్ట్ షాపు లు నిర్వహిస్తున్నారు. బెల్ట్ షాపులు నిర్వహించడం చట్టవిరుద్ధమైనా.. ప్రజాప్రతినిధుల అండతో కొన్ని గ్రామాల్లో ఏకంగా బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నారు. కొందరైతే ఏకంగా బెల్ట్ షాప్ నిర్వాహకులు వేలంధార బెల్ట్ షాప్ దక్కించుకొని గ్రామపంచాయతీల్లో వాయిదా పద్ధతి లో డబ్బులు కట్టి గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధి పాలవుతున్నాయి. మండలంలోని గ్రామాల్లో విచ్చలవిడి బెల్ట్ షాపుల కారణంతో విచ్చలవిడిగా పెరుగుతున్న బెల్ట్ షాపు నిర్వాహకులు క్వార్టర్ పై రూ.30, హాఫ్ పై రూ. 60 ఫుల్ పై రూ. 120 బీర్ పై రూ.40 అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్స్ షాపుల్లో ఉండే ప్రతి ఒక బ్రాండ్ మద్యం బెల్ట్ షాపుల్లో ఉండటం గమనార్హం. ప్రతి ఒక్క గ్రామంలో వీధి వీధికి, కొన్ని గ్రామాల్లో అయితే రోడ్డుకు ఇరువైపుల రేకుల షెడ్డు నిర్మాణం చేసుకుని బెల్ట్ షాపులు పెట్టడంలో ఆంతర్యమేంటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒక్క మాటలో చెప్పాలంటే సంబంధిత ఎక్సైజ్ అధికారులు, పోలీసు అధికారులు ద ృష్టి పెట్టకపోవడంతో పరోక్షంగా బెల్ట్ షాపుల నిర్వాహకులను పెంచి పోషించినట్లుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు బెల్ట్ షాపులపై అడపాదడపా దాడులు చేస్తున్నప్పటికీ, వాటిని పూర్తిగా నివారించలేకపోతున్నారు



# పాన్ ఇండియా...సీనియర్స్‌కు అంత ఈజీ కాదా?

-బాహుబలి- తరువాత టాలీవుడ్‌లో వినిపిస్తున్న ఒకే ఒక్క పదం పాన్ ఇండియా. చిన్న హీరోల నుంచి బిగ్ స్టార్స్ వరకు ఇదే మంత్రం పఠిస్తున్నారు. కానీ అందులో కొంత మంది మాత్రం సక్సెస్ అవుతున్నారు.. పాన్ ఇండియా మార్కెట్‌ని గ్రాబ్ చేసి బాక్సాఫీస్ వద్ద కోట్లు కొల్ల గొట్టేస్తున్నారు. కానీ మన టాలీవుడ్ సీనియర్ స్టార్స్‌కు మాత్రం పాన్ ఇండియా అందని ద్రాక్షే అవుతోంది. పాన్ ఇండియా రేసులో యంగ్ హీరోలతో పాటు క్రేజీ స్టార్స్ దూసుకెళ్తుంటే సీనియర్స్ మాత్రం తడబాటుకు గురవుతున్నారు. పాన్ ఇండియా పేరు చెబితే వెనకడువేస్తున్నారు. నిఖిల్ నుండి ప్రభాస్ వరకు అంతా పాన్ ఇండియా సినిమాలతో మార్కెట్‌ని సెట్ చేసుకుంటూ తమ పరిథిని పెంచేసుకుంటుంటే సీనియర్ హీరోలు చిరంజీవి, బాలక ృష?, నాగార్జున, వెంకటేష్ మాత్రం ఆ పేరు చెబితే వెనకాడుతున్నారు. ఇప్పటికే ప్రభాస్, అల్లు అర్జున్, నాని, నిఖిల్, రామ్‌చరణ్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలు పాన్ ఇండియా స్టార్స్‌గా పేరు తెచ్చుకోవడమే కాకుండా ఆ స్థాయి మార్కెట్‌ని స ృష్టించుకున్నారు.వారిలా ట్రై చేసిన సీనియర్స్ మాత్రం వెనకబడిపోయారు. సీనియర్ హీరోల్లో మెగాస్టార్ చిరంజీవి %--%సైరా నరసింహారెడ్డి%--% సినిమాతో పాన్ ఇండియా ప్రేక్షకుల్ని అలరించాలి అనుకున్నారు. ఐదు భాషల్లో రిలీజ్ కూడా ప్లాన్ చేశారు. కానీ తెలుగులో తప్ప ఈ సినిమాకు ఎక్కడా ఆదరణ లభించలేదు. దీంతో చిరు పాన్ ఇండియా ఆలోచనలని విరమించుకుని టాలీవుడ్‌పైనే ఫోకస్ పెట్టారు.ఇక నందమూరి బాలక ృష? కూడా చిరు తరహాలో పాన్ ఇండియా జపం చేశారు. -అఖండ 2-తో ఆ ఫీట్‌ని చేయాలని భావించారు. కానీ నో యూజ్. తెలుగులోనే పెద్దగా వర్కవుట్ కానీ -అఖండ 2- ఇతర భాషల్లో వర్కవుట్ కాదని గ్రహించారు. దాంతో పాన్ ఇండియా ఆలోచనలని పక్కన పెట్టి కేవలం టాలీవుడ్‌కే పరిమితం కావాలని నిర?యించుకున్నారట.వీరి తరహాలో నాగార్జున ట్రై చేయలేదు. కారణం అది వర్కువుట్ కాదని తనకి తెలుసు. అందుకే నాగ్ పాన్ ఇండియా మాట ఎత్తలేదు. వెంకటేష్ మాత్రం -సైంధవ్-తో పాన్ ఇండియా మూవీ ట్రై చేశాడు. తెలుగులోనే ఈ సినిమా డిజాస్టర్‌గా నిలిచి షాక్



ఇవ్వడంతో వెంకీ మామ పాన్ ఇండియా మాటే ఎత్తడం లేదు. కేవలం టాలీవుడ్ పైనే ఫోకస్ పెట్టి ఫ్యామిలీస్‌ని ఎంటర్ టైన్ చేసే -సంక్రాంతికి వస్తున్నాం - లాంటి సినిమాలు చేయాలనే నిర?యానికి వచ్చాడట. తాము నటించిన సినిమాలు పాన్ ఇండియా కాకపోవడంతో గత అనుభవాలని ద ృష్టిలో పెట్టుకుని టాలీవుడ్‌కే పరిమితం కావాలని సీనియర్ హీరోలు నిర?యించుకున్నారట.

# పాత రోజులు వచ్చేస్తున్నాయ్.. ఇప్పటికైనా ఫేట్ మారుతుందా?

సినిమా ఇండస్ట్రీలో ఒకప్పుడు వరుస సినిమాలలో అవకాశాలు అందుకొని.. హీరోయిన్ గా ఒక స్టేజ్ కి ఎదిగిన తర్వాత.. సడన్గా ఫ్లాప్ లు పడితే మాత్రం అవకాశాలు పూర్తిగా తగ్గిపోతాయి అనడంలో సందేహం లేదు. అయితే కొంతమంది హీరోయిన్గా అవకాశాలు రాకపోయేసరికి స్పెషల్ సాంగ్ లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఈ క్రమంలోనే ఒకప్పుడు తన అందంతో, నటనతో హీరోయిన్గా స్టార్ హీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్గా పేరు సంపాదించుకున్న తమన్నా.. ఆ తర్వాత కాలంలో అవకాశాలు తగ్గడంతో స్పెషల్ సాంగ్ లు చేస్తూ వాటికే పరిమితమైపోయింది.ఒకప్పుడు హీరోయిన్ గా తన పరామేన్స్ తో అందరి ద ృష్టిని ఆకట్టుకున్న ఈమెకు మళ్ళీ హీరోయిన్గా అవకాశాలు రావాలని అభిమానులు కోరుకున్నారు. అయితే అది మాత్రం నెరవేరలేదు. గత కొంతకాలంగా బాలీవుడ్, టాలీవుడ్ అంటూ వరుస చిత్రాలలో స్పెషల్ సాంగ్ లకే పరిమితమైంది. దీంతో తమన్నా ఇక స్పెషల్ సాంగ్ లు తప్పా హీరోయిన్గా చేయదా అంటూ ఎంతోమంది అభిమానులు కామెంట్ చేయగా.. ఇప్పుడు మళ్ళీ పాత రోజులు వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పటికైనా ఈమె తలరాత మారుతుందా అంటూ కూడా కామెంట్ చేస్తూ ఉండడం గమనార్హం.అసలు విషయంలోకి వెళ్తే.. 35 సంవత్సరాల వయసున్న ఈమె ప్రస్తుతం ప్రముఖ నిర్మాత విశాల్ భరద్వాజ్ దర్శకత్వం వహించనున్న ఓ రోమియో అనే సినిమాలో నటించబోతోంది. ఇందులో ప్రముఖ స్టార్ హీరో షాహిద్ కపూర్ నటిస్తున్నారు. నిజానికి ఈ ఇద్దరి కాంబినేషన్ లో ఇదివరకే కమీనే, హైదర్, సంగం వంటి చిత్రాలు వచ్చాయి. పైగా ఇవి విమర్శకుల ప్రశంసలు కూడా అందుకున్నాయి. అలాంటి వీరిద్దరి కాంబినేషన్లో ఇప్పుడు సినిమా వస్తోంది.అందులో తమన్నా లీడ్ రోల్ పోషిస్తుందంటూ వార్తలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే ఈ సినిమాలో షాహిద్ కపూర్, నానా పటేకర్, దిశా పటాని, త ృప్తి డిమ్రి, అవినాష్ తివారీ వంటి స్టార్ లు నటిస్తూ ఉండగా.. ఇప్పుడు ఈ జాబితాలోకి తమన్నా కూడా వచ్చి చేరింది. మొత్తానికి అయితే గత కొన్ని రోజులుగా స్పెషల్ సాంగ్ లతో ప్రేక్షకులను అలరించిన ఈమె.. ఇప్పుడు మళ్లీ హీరోయిన్గా అవతారం ఎత్తబోతోంది. కనీసం ఈ సినిమాతో నైనా ఈమె ఫేట్ మారుతుందేమో చూడాలి. ఒకవేళ ఈ సినిమా గనుక సూపర్ హిట్ అయ్యిందంటే మాత్రం మళ్లీ తమన్నాకు పాత రోజులు వచ్చినట్లే అంటూ కూడా నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.

ఇక తమన్నా విషయానికి వస్తే.. ఒకప్పుడు అల్లు అర్జున్, రామ్ చరణ్ , ప్రభాస్, ఎన్టీఆర్, చిరంజీవి వంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసి స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకున్న ఈమె.. ఆ తర్వాత కాలంలో కథల ఎంపిక విషయంలో తడబడి ఫ్లాప్స్ ను మూటగట్టుకుంది. ఇప్పుడు మళ్లీ హీరోయిన్ గా ఈమెకు మంచి రోజులు రాబోతున్నాయి అనే వార్తలు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి ఈ సినిమా ఫలితంపై ఈమె కెరియర్ ఆధారపడింది అని చెప్పవచ్చు.



# మరో మూడేళ్లలో వారసుడు దిగే అవకాశం!

నిర్మాత రామానాయుడు వారసుడిగా ఎంట్రీ ఇచ్చిన వెంకటేష్ పెద్ద స్టార్ అయ్యారు. దశాబ్దాలుగా ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు. అన్ని జానర్ చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్నారు. ఇతర స్టార్లతో కలిసి మల్టీస్టారర్ చిత్రా ల్లోనూ నటిస్తున్నారు. అదే కుటుంబం నుంచి తర్వాత తరం నటులుగా రానా, అభిరామ్ కూడా హీరోలగా ఎంట్రీ ఇచ్చారు. ప్రస్తుతం రానా నిర్మాతగా బిజీగా ఉండటంతో? నటపై ఫోకస్ పెట్టలేదు. సరైన పాన్ ఇండియా కథల కోసం సెర్చ్ చేస్తున్నాడు. %--%అహింస%--%తో లాంచ్ అయిన తర్వాత అభిరామ్ కూడా స్టోరీ సెర్చింగ్ లో ఉన్నాడు.



**విదేశాల్లో చదువులు:**

అదే కుటుంబం నుంచి లాంచ్ అవ్వాల్సిన మరో వారసుడు కూడా ఉన్నాడు. అతడే వెంకటేష్ ఏకైక తనయుడు అర్జున్. వెంకటేష్ నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని అర్జున్ ఎంట్రీ కూడా ఉంటుంది. ఇప్పటికే అర్జున్ ఎంట్రీపై రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అర్జున్ అమెరికాలో చదువుకుంటున్నాడు. హీరో వయసు వచ్చేసింది. ప్రస్తుతం అర్జున్ వయసు 21 ఏళ్లు. మరో రెండు ..మూడేళ్లలో అతడి చదువు పూర్తవుతుంది. ఈనేపథ్యంలో అర్జున్ ఎంట్రీ ఉంటుందని తెలుస్తోంది. అర్జున్ ఫోటోలు నెట్టింట ఎక్కడా దొరకవు.

**అర్జున్ ప్రయివేట్ పర్సన్:**

దీంతో అతడు ఎంత ప్రయివేట్ గా ఉంటాడు? అన్నది చెప్పొచ్చు. %--%సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు%--% రిలీజ్ సంద ర్భంగా ఆ సినిమా ఆడియో ఫంక్షన్లో తొలిసారి మీడియా ముందుకొచ్చాడు. అప్పుడు అర్జున్ వయసు ఓ పదేళ్లు ఉండొచ్చు. ఆతర్వాత మళ్లీ అర్జున్ ఎక్కడా కెమెరాకి చిక్కలేదు. సెలబ్రిటీ ఫ్యామిలీ అంటే ఏదో రూపంలో పిక్స్ లీక్ అవుతుంటాయి. కానీ అర్జున్ అందుకు కూడా ఛాన్స్ ఇవ్వలేదు. వెరీ ప్రయివేట్ పర్సన్ గా ఉన్నాడు. అర్జున్ సినిమాల్లోకి వస్తాడా? రాడా? అంటే ఆ విషయాలు కూడా కుటుంబ సభ్యులు ఎంతో గోప్యంగా ఉంచుతారు.

**ఎందుకంత గోప్యత?**

వస్తాడని చెప్పరు..రాడు అని చెప్పరు. అయితే ఇంత కాలం దాయడం వేరు. ఇకపై దాచడం వేరు. అర్జున్ 23-24 ఏళ్లు వచ్చిన తర్వాతైనా ఓపెన్ అవ్వక తప్పదు. వెంకటేష్ వయసు ఇప్పటికే 65 ఏళ్లు. కుమార్తెలిద్దరు పెళ్లిళ్లు చేసి తాతయ్య కూడా అయ్యారు. ఆ కుటుంబంలో చిన్నోడు అర్జున్ మాత్రమే. అతడిని నచ్చిన రంగం వైపు ప్రోత్సహిస్తే వెంకటేష్ బాధ్యత నెరవేరినట్లు అవుతుంది. మరి యాక్టింగ్ వైపు అర్జున్ ఆసక్తిగా ఉన్నాడా? లేడా? అన్నది తెలియాలి.